
0933520440
09305978486
09794359502
PRAYAG TEERTH PUROHIT
KRISHNA SHASTRI
AND HIS SON
ORGD : BY BHAIYAN SHASTRI (BABU GARU)
32, Daragani Near Police station PRAYAGARAJ.
GANGARAM PRABHAULALJI & SONS



VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్



Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.



RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 274 విశాఖపట్నం, 17 ఆగస్టు 2023 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00


## కాంట్రాక్టు ఉద్యోగులకు ఎలాంటి షరతుల్లేకుండా క్రమబద్ధీకరణ :జగన్



ఏపీలో ఎన్నికల్లో ఇచ్చిన మరో హామీని నిలబెట్టుకునేందుకు సీఎం వైఎస్ జగన్ సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా కాంట్రాక్టు ఉద్యోగులకు ఎలాంటి షరతుల్లేకుండా క్రమబద్ధీకరణ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకోసం ఇప్పటికే క్రమబద్ధీకరణ కోసం విధించిన ఐదేళ్ల నిబంధన నుంచి మినహాయింపు ఇచ్చేందుకు సిద్ధమవుతున్నారు. దీంతో కాంట్రాక్టు ఉద్యోగులకు ఇది స్వాతంత్ర దినోత్సవ కానుక కాబోతోంది.

వైసీపీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన మాట ప్రకారం కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తూ ముఖ్యమంత్రి ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారు. అయితే 2014, జూన్ 2 నాటికి 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను మాత్రమే రెగ్యులర్ చేయాలని గత క్యాబినెట్ లో తీర్మానం చేశారు. దీంతో ఐదేళ్ల సర్వీసు పూర్తి కాని వారికి మాత్రం ఉద్యోగులు క్రమబద్ధీకరించే అవకాశం లేకుండా పోయింది. దీనిపై అభ్యంతరాలు వ్యక్తంకావడంతో ప్రభుత్వం పునఃపరిశీలన చేసింది.

వీలైనంత ఎక్కువమందిని రెగ్యులర్ చేయాలనే ఉద్దేశ్యంతో ఏ సంఘం డిమాండ్ చేయకపోయినా స్వయంగా ముఖ్యమంత్రే ఐదేళ్ల సర్వీసు నిబంధన తొలగించి 2014 జూన్, 2 ముందు నియమంచబడి ఇప్పటివరకు కొనసాగుతున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు అందరినీ రెగ్యులర్ చేయాలని నిర్ణయం తీసుకున్నారని ఉద్యోగ సంఘాలు తెలిపాయి. దీనికి సంబంధించిన ఫైలుపై ముఖ్యమంత్రి జగన్ నిన్న స్వాతంత్ర్య దినోత్సవం రోజే సంతకం చేశారని వెల్లడించాయి.

కాంట్రాక్టు ఉద్యోగులకు క్రమబద్ధీకరణ చేసేందుకు ఐదేళ్ల సర్వీసు నిబంధనను సడలిస్తూ నిన్న నిర్ణయం తీసుకున్న సీఎం జగన్.. త్వరలో ఉత్తర్వులు జారీ చేయాలని ఆదేశాలు ఇచ్చారు. దీంతో మరో 4-5 రోజుల్లోనే దీనికి సంబంధించిన ఉత్తర్వులు వెలువడతాయని ఆంధ్ర ప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఛైర్మన్ కాకర్ల వెంకట్రామిరెడ్డి వెల్లడించారు. వీలైనంత ఎక్కువ మందిని రెగ్యులర్ చేస్తాం అని ఎన్నికలలో చెప్పిన మాట తూచా తప్పకుండా అమలు చేసిన సీఎం జగన్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

### నకిలీ వేలిముద్రలతో బ్యాంక్ అకౌంట్ ఖాళీ

## ఐదుగురు సైబర్ నేరగాళ్లు అరెస్ట్



కడప: నకిలీ వేలిముద్రల ఆధారంగా ఖాతాదారులకు తెలియకుండానే వారి ఖాతా నుంచి నగదును డ్రా చేస్తున్న ఐదుగురు అంతర్ జిల్లా సైబర్ నేరగాళ్లను కడప పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిని వైఎస్ఆర్ జిల్లా ఎస్పీ అన్బురాజన్ మీడియా ఎదుట హాజరు పరిచారు. ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం.. ఈ ఐదుగురిపై దేశవ్యాప్తంగా ఇప్పటివరకు నాలుగు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. వారిపై 412 ఫిర్యాదులు రాగా.. 416 మంది బాధితులను గుర్తించారు.

కడప చిన్నచౌక్‌కు చెందిన శంకరయ్య ఖాతా నుంచి రూ.5,500 నగదును అతడికి తెలియకుండా సైబర్ నేరగాళ్లు కాజేశారు. తనకి ఓటీపీ రాలేదని.. ఎలాంటి లింక్‌లు కూడా క్లిక్ చేయలేదని శంకరయ్య పోలీసులకు ఫిర్యాదు

(మిగతా 2లో)

## ప్రత్యర్థులు సైతం మెచ్చుకునే ఆయన వాగ్ధాటి పార్లమెంటును అబ్బురపరిచేది



భారత మాజీ ప్రధాన మంత్రి, దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు. దేశం కోసమే పుట్టిన ఎందరో మహానుభావుల్లో వాజ్‌పేయిని ప్రముఖంగా చెప్పుకోవచ్చన్నారు. అరుదైన నాయకుడి వర్ధంతి సందర్భాన ఆ మహానాయకునికి శ్రద్ధాంజలి ఘటిస్తున్నానని పేర్కొన్నారు. జనసేన పక్షాన ఆయనకు నివాళులు అర్పించారు.

'ఒక్కసారి ఎమ్మెల్యేగా ఎన్నికైతేనే వందలు వేలకోట్ల ఆస్తులను సంపాదించే రాజకీయ నాయకులు ఉన్న ఈ రోజుల్లో మూడుసార్లు ఈ దేశానికి ప్రధానమంత్రిగా పని చేసినప్పటికీ చరమాంకంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వసతి గృహంలోనే

(మిగతా 2లో)

## జగనన్న కాలనీ గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో జగనన్న కాలనీ గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని హౌసింగ్ స్పెషల్ సెక్రెటరీ బి.ఎం. దివాన్ అన్నారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విశాఖ జిల్లాలో జరుగుతున్న గృహ నిర్మాణ ప్రగతి పై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా హౌసింగ్ స్పెషల్ సెక్రెటరీ బి.ఎం.దివాన్ మాట్లాడుతూ జిల్లాలో జగనన్న కాలనీలో నిర్మిస్తున్న ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆయన అధికారులు ఆదేశించారు. లేఅవుట్ లో మౌలిక సదుపాయాల కల్పనకు అన్ని చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. లబ్ధిదారులు గృహ నిర్మాణాలను వేగవంతం చేయుటకు అవసరమైన విద్యుత్, సిమెంటు, ఇసుక తదితర నిర్మాణ సామగ్రి అందుబాటులో ఉంచాలని, సంబంధిత శాఖల అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ సౌకర్యాలను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. లేఅవుట్ లలో ఇంకుడు గుంతలు నిర్మించాలని పేర్కొన్నారు. లబ్ధిదారులందరికీ బ్యాంక్ అకౌంట్లు ఓపెన్ చేయాలని అన్నారు. ప్రతి జగనన్న లేఔట్ కాలనీలో ముఖ ద్వార ఆర్చును త్వరత గతిని నిర్మించాలని అన్నారు. లేఔట్లలో ప్రత్యేక శ్రద్ధ వహించి డ్రైనేజీ,

(మిగతా 2లో)

## వేరు శెనగ విత్తనం గొంతులో ఇరుక్కుని రెండేళ్ళ చిన్నారి మృతి



అనంతపురం, ఆగస్టు 16: చిన్న పిల్లలను అనుక్షణం కంటికి రెప్పలా గమనించుకోవాలి. లేదంటే క్షణాల్లో ప్రమాదాల బారినపడే అవకాశం ఉంటుంది. మీ నిర్లక్ష్యం మీ ప్రాణానికి ప్రాణంగా చూసుకునే చిన్నారుల ప్రాణాల మీదకు వస్తుంది. కొన్ని సమయాల్లో వారిని పట్టించుకోకపోతే వారి ప్రాణాలకే ప్రమాదం వాటిల్లుతుంది. వేరుశెనగ విత్తనం గొంతులో ఇరుక్కుని రెండేళ్ల చిన్నారి మృత్యువాత పడిన ఘటన ఉమ్మడి అనంతపురం జిల్లాలో చోటు చేసుకుంది.. ప్రస్తుత శ్రీసత్యసాయి జిల్లా నల్లచెరువులో ఈ విషాద సంఘటన చోటు చేసుకుంది. కర్ణాటక రాష్ట్రం బాగేపల్లి తాలూకా వసంతపూర్ కు చెందిన హనుమంతు కుటుంబం నల్లచెరువులోని తమ బంధువుల ఇంటికి వచ్చారు. కుటుంబ సభ్యులంతా మాటల్లో మునిగిపోయిన సమయంలో హనుమంతు రెండేళ్ల కుమార్తె నయనశ్రీ ఆడుకుంటూ వేరుశేనగ విత్తనాన్ని తినేందుకు నోట్లో పెట్టుకుంది.

పల్లీ విత్తనం గొంతులో ఇరుక్కుని ఊపిరాడక విలవిల్లాడింది చిన్నారి. ఊపిరాడక ఉక్కిరి బిక్కిరి అయిన చిన్నారి పరిస్థితి అర్థం కాక కుటుంబ సభ్యులు హుటాహుటిన కదిరిలోని ఓ ప్రైవేటు హాస్పిటల్ కు తీసుకెళ్లారు. పరిస్థితి విషమంగా ఉండటంతో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించారు వైద్యులు. పరీక్షించిన ప్రభుత్వ వైద్యులు అప్పటికే చిన్నారి మృతి చెందినట్లు నిర్ధారించారు. చిన్న పొరపాటుతో అల్లారు ముద్దుగా పెంచుకున్న రెండేళ్ల చిన్నారి మృతి చెందడంతో తల్లిదండ్రులు, కుటుంబసభ్యుల రోదనలతో ఆసుపత్రిలో ఉన్న ప్రతి ఒక్కరినీ కంటతడి పెట్టించింది. చిన్నారులను నిరంతరం పర్యవేక్షించకుండా పోతే ఇలాంటి సంఘటనలు జరుగుతాయనడానికి రెండేళ్ళ చిన్నారి నయనశ్రీ ఉదంతమే ఉదాహరణ.

## నేరగాళ్ల కంటే రెండడుగులు ముందుకెళ్లండి



ఉత్తరప్రదేశ్ స్టేట్ ఫోరెన్సిక్ సైన్స్ ఇన్స్టిట్యూట్ 2023-2024 మొదటి అకడమిక్ సెషన్ విద్యార్థులతో ఇంటరాక్ట్ అయ్యారు ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'నేడు నేరాలు ఏ విధంగా ఉన్నాయి.. సమాజం డిమాండ్ ఏ విధంగా ఉందో అందుకు మనల్ని మనం సిద్ధం చేసుకోవడం అవసరం' అని అన్నారు. సమాజం ఏం కోరుకుంటుందో దాని కోసం టెక్నాలజీని అభివృద్ధి చేయడం చ్చాలా అవసరం.. అలా మనల్ని మనం సిద్ధం చేసుకోకపోతే.. మనం

(మిగతా 2లో)

## విశ్వకర్మ పథకానికి కేబినెట్ ఓకే..



దిల్లీ: పంద్రాగస్టు వేళ చారిత్రక ఎర్రకోట నుంచి ప్రధానమంత్రి నరేంద్రమోదీ విశ్వకర్మ పథకాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే. దీనికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ పథకం ద్వారా చేతివృత్తుల వారికి రాయితీపై రుణాలు ఇవ్వనున్నట్లు వెల్లడించింది. బుధవారం జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశ అనంతరం అందులో తీసుకున్న నిర్ణయాలను కేంద్ర మంత్రులు అనురాగ్ ఠాకూర్, అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు.

"విశ్వకర్మ పథకం కింద

(మిగతా 2లో)

## కులవృత్తులవారికి ప్రయోజనం కలిగించే 'పీఎం విశ్వకర్మ పథకం



సంప్రదాయ వృత్తుల్లో నైపుణ్యంగలవారికి మోదీ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రూ.13 వేల కోట్ల వ్యయంతో దాదాపు 30 లక్షల మంది వృత్తిపనివారికి, వారి కుటుంబాలకు ప్రయోజనం కలిగించే 'పీఎం విశ్వకర్మ' పథకానికి కేంద్ర మంత్రివర్గం ఇవాళ ఆమోదం తెలిపింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాలపై కేబినెట్ కమిటీ ఈ పథకానికి ఆమోదం తెలిపింది.

చెప్పింది చేసి చూపించారు.. అది కూడా కేవలం 24 గంటల్లోనే అమలులోకి తెచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆగస్టు 15న ఎర్రకోట బురుజుల నుంచి దేశ ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చారు. జెండా ఎగురవేసిన అంతరం ప్రధాని మోదీ "విశ్వకర్మ యోజన"ను అమలు చేస్తామని ప్రకటించారు. ప్రధాని మోదీ సెప్టెంబర్ హాద్ నుంచి 'విశ్వకర్మ యోజన' పథకాన్ని ప్రారంభించనున్నారు. సంప్రదాయ వృత్తుల్లో నైపుణ్యంగలవారికి మోదీ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పిందని ఈ వివరాలను వెల్లడించారు మంత్రి అశ్విని వైష్ణవ్.

రూ.13 వేల కోట్ల వ్యయంతో దాదాపు 30 లక్షల మంది వృత్తిపనివారికి.. వారి కుటుంబాలకు ప్రయోజనం కలిగించే లక్ష్యంతో 'పీఎం విశ్వకర్మ' పథకానికి కేంద్ర మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాలపై కేబినెట్ కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు కేంద్ర మంత్రి.

'పీఎం విశ్వకర్మ' పథకం కోసం ఐదేళ్లపాటు రూ.13,000 కోట్లు ఖర్చు చేయనున్నట్లుగా తెలిపారు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్. ఈ పథకం కోసం ఐదేళ్లపాటు రూ.13,000 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. మొదటి దశలో భాగంగా 18 సంప్రదాయ వృత్తులకు ఈ పథకాన్ని అందించనున్నారు. చేతి వృత్తిపనివారికి పీఎం విశ్వకర్మ సర్టిఫికేట్లను జారీ చేయనున్నారు. దీంతోపాటు వారికి గుర్తింపు కార్డులను ఇవ్వనున్నారు. తొలి దశలో రూ.1 లక్ష వరకు, రెండో దశలో రూ.2 లక్షల వరకు రుణ సదుపాయాన్ని అందించనున్నారు. ఈ రుణంపై రాయితీ వడ్డీ రేటు 5 శాతం ఉంటుందన్నారు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్.

రూ. 13,000-15,000 కోట్ల రూపాయల ప్రారంభ వ్యయంతో సెప్టెంబర్ నెల నుంచి సాంప్రదాయ నైపుణ్యాలు కలిగిన వ్యక్తుల కోసం విశ్వకర్మ యోజనను ప్రారంభిస్తున్నట్లు స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రధాని మోదీ ప్రకటించారు. ఈ పథకంలో చర్మకారులు, మేస్త్రీలు, స్వర్ణకారులు, టైలర్లు, పనిముట్లను తయారు చేసే కమ్మరివారు, శిల్పి, వడ్రంగి పనివారు, పడవల తయారీదారులు, బ్లాక్‌స్మిత్, లాక్‌స్మిత్, గోల్డ్‌స్మిత్, కుండల తయారీదారులు, శిల్పులు తదితరులు ఈ పథకం క్రింద లబ్ధి పొందవచ్చునని స్పష్టం చేశారు.

**మొదలైన వృత్తుల కోసం విశ్వకర్మ యోజన ఆమోదం..**

2023 బడ్జెట్‌లో 'విశ్వకర్మ యోజన'ను ప్రకటించారు. ఇది కళాకారులు, హస్తకళాకారుల ఉత్పత్తులు, సేవల నాణ్యత,

(మిగతా 2లో)


ఓం శ్రీనమః
కళావేదిక
కల్చరల్ & ఛారిటబుల్ ట్రస్ట్
ఆధ్వర్యంలో
టి.వి. నాగేశ్వరరావు (సహి) విరచిత
సమాజ చైతన్య దీపికలు
వచన కవితా సంపుటి
పుస్తక ఆవిష్కరణ సభ
పౌర గ్రంథాలయం, హాల్ నెం. 2, ద్వారకానగర్, విశాఖపట్నం.
తేది 20-08-2023 ఆదివారం ఉ॥ 10:00 గం॥లకు
సభాధ్యక్షులు : డా॥ నండూరి రామకృష్ణ గారు, వ్యవస్థాపక అధ్యక్షులు, కళావేదిక
ముఖ్య అతిథి : పద్మశ్రీ డా॥ కూటికుప్పల సూర్యారావు గారు, ప్రముఖ వైద్యులు, రచయిత
పుస్తక విశ్లేషకులు : డా॥ దామెర వెంకట సూర్యారావు గారు, ప్రముఖ రచయిత మరియు సాహితీ విశ్లేషకులు
ఆత్మీయ అతిథి : కల్నల్ ఎ.కె. సుబ్బారావు గారు, అధ్యక్షులు, గ్రేటర్ విశాఖ సిటీజన్స్ ఫోరమ్
విశిష్ట అతిథి : వంకాయల సన్యాసిరాజు (తాతాజీ), అధ్యక్షులు, భారత వికాస్ పరిషత్, ఎ.పి., విశాఖపట్నం.
అందరూ ఆహ్వానితులే
శ్రీమతి శ్రీమణి, కార్యదర్శి
శ్రీ అరుణం, నిర్వాహకులు
డా॥ బి. రజని, సంయుక్త కార్యదర్శి

# సుజల స్రవంతి పనులు వేగవంతం చేయాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో సుజల స్రవంతి పనులు మరింత వేగవంతం చేయాలని పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొత్తం 1876 ఎకరాల భూమిలో 1205 ఎకరాలు జిరాయితీ భూమి ఉందన్నారు. అనకాపల్లి, కసింకోట, సబ్బవరం మండలాల పరిధిలో మొత్తం 22 గ్రామాలకు చెందిన భూమిని సమీకరించాలన్నారు. ఆరిపాక, నల్లరేగు పాలెం, కొండుపాలెంలలో వెంటనే పనిని ప్రారంభించాలన్నారు. జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి మాట్లాడుతూ సర్వే పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు సమన్వయంతో తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మొత్తం భూమిలో 1025 ఎకరాలు జిరాయితీ, 476 ఎకరాలు ప్రభుత్వ భూమి కాగా మిగిలింది అటవీ భూమిగా గుర్తించడం జరిగిందని అధికారులు తెలిపారు. సేకరించిన భూమిలో పనులు వేగంగా చేయాలని, మిగిలిన భూమిని సేకరించేందుకు అవసరమైన చర్యలను చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో అనకాపల్లి ఆర్డీవో చిన్నికృష్ణ, బాబు జగ్జీవన్ రామ్ సుజల స్రవంతి ప్రత్యేక ఉప కలెక్టర్ కె. రమామణి, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల కూడా శ్రద్ధ చూపాలి




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రతి విద్యార్థి క్రీడలపట్ల అవగాహన కలిగి చదువుతో పాటు క్రీడల్లోను రాణించేలా శ్రద్ధ చూపాలని వైయస్సార్ సీపీ పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ అన్నారు. స్థానిక లక్ష్మీనారాయణ నగర్ లోని స్కేటింగ్ పార్కు వద్ద జరిగిన యునిక్ రోలర్ స్కేటింగ్ వారి ఆధ్వర్యంలో ఆర్.ఆర్.ఎస్. క్లబ్ కార్యదర్శి బి.వి. రామకృష్ణ, కోచ్ శ్యామ్ నిర్వహించిన 7వ ఇంటర్ యునిక్ విశాఖ ఉమ్మడి జిల్లాల రోలర్ స్కేటింగ్ పోటీలు ఘనంగా ముగిశాయి. బహుమతి ప్రధానోత్సవానికి అనకాపల్లి జిల్లా వైయస్సార్ సీపీ పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లిదండ్రులు కూడా క్రీడలపట్ల ఆసక్తి కనబరిచి తమ పిల్లలను ప్రోత్సహించడం అభినందనీయమని అన్నారు. తద్వారా వారిలో పోటీతత్వం పెరిగి ఉన్నతస్థాయి క్రీడాకారులుగా ఎదుగుతారని అన్నారు. విద్యార్థులు క్రీడల్లో ఉన్నత స్థాయికి ఎదిగినట్లయితే స్పోర్ట్స్ కోటాలో అదనపు మార్కులు కలిసి మంచి సంస్థల్లో ఉన్నతోద్యోగాలు పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. క్రీడాకారులకు మానసిక, శారీరక ధృడత్వంతో పాటు గెలుపు ఓటములు తట్టుకునే స్థైర్యం ఉండాలని పిలుపునిచ్చారు. ఈ స్కేటింగ్ క్లబ్ నుంచి ముగ్గురు విద్యార్థినులు ఎం.బి.బి.ఎస్. సీట్లు సాధించడం అభినందనీయమన్నారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. 450 మంది క్రీడాకారులు ఈ ఛాంపియన్షిప్‌లో పాల్గొనగా విశాఖకు చెందిన వోక్‌వ్యాలీ స్కూల్ టీమ్ ఛాంపియన్‌షిప్ సాధించింది. కశింకోటకు చెందిన సెయింట్ స్కూల్ రన్నర్స్‌గా నిలిచింది. పోటీల్లో విజేతలకు రత్నాకర్ ట్రోఫీలు అందజేశారు. అలాగే వివిధ విభాగాలలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విజేతలకు రత్నాకర్, 80వ వార్డు కార్పొరేటర్ కొణతాల నీలిమా భాస్కర్, 81వ వార్డు కార్పొరేటర్ పీలా లక్ష్మీసౌజన్య రాంబాబులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమ నిర్వాహకులైన బి.వి. రామకృష్ణ, శ్యామ్, మరియు గరవ కార్పొరేషన్ డైరెక్టర్ సర్ఫాశెట్టి బాబి అబ్దుల్ కలాం సేవా సంస్థ వ్యవస్థాపకులు ఆళ్ల ప్రవీణ్ కుమార్ రత్నాకర్‌ని ఘనంగా సత్కరించారు.

## పంచాంగం

గురువారం 17-08-2023
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం వర్షరుతువు
శ్రావణ మాసం

**తిథి : శు. పాడ్యమి ప. 03.32**
**నక్షత్రం : మఖ రా. 07.30**
**వర్జ్యం : ఉ. 06.11 ల 07.57**

# కొనసాగుతున్న మార్పులు చేర్పులు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఓటర్ల జాబితాలోని మార్పులు చేర్పులు చేయుటకు అధికారులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని జిల్లా జాయింట్ కలెక్టర్ అన్నారు. బుధవారం సాయంత్రం జిల్లా జాయింట్ కలెక్టర్ చాంబర్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు ప్రతి వారం వివిధ రాజకీయ పార్టీల ప్రతి నిధులతో సమావేశం ఏర్పాటులో భాగంగా ఈ రోజు సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. రాజకీయ ప్రతి నిధుల దృష్టికి వచ్చిన సమస్యలు తెలియజేస్తే వాటిని పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసమూర్తి, ఆర్డీవోలు హుస్సేన్ సాహెబ్, భాస్కర్ రెడ్డి, వై.ఎస్.ఆర్ సి పి, టిడిపి, బిజెపి, బిఎస్‌పి ఇతర పార్టీ ప్రతి నిధులు పాల్గొన్నారు.

# అనకాపల్లి జిల్లా పోలీసు, జి.ఆర్.పి, అర్.పి.ఎఫ్ అధికారులతో సమన్వయ సమావేశం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో రైల్వే స్టేషన్‌ల పరిధి కలిగి యున్న సంబంధిత డిఎస్పీలు, సీఐలు మరియు జి.అర్.పి (ప్రభుత్వ రైల్వే పోలీసు), అర్.పి.ఎఫ పోలీస్ అధికారులతో అనకాపల్లి జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని రైల్వే స్టేషన్ల, పరిసర ప్రాంతాలలో, రన్నింగ్ ట్రైన్‌లలో ఇప్పుడు అమలులో ఉన్న భద్రతా చర్యల పై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, రైల్వే ట్రాక్, ట్రైన్ క్రాసింగ్ వద్ద, ఇంటర్ జంక్షన్ల వద్ద, రన్నింగ్ ట్రైన్స్‌లలో మరియు ట్రైన్‌లు ఆగినప్పుడు దొంగతనాలు, నేరాలు జరిగే అవకాశం ఉందని, అలాంటి ప్రాంతాలలో అవసరమైన ప్రణాళికను రచించి సమర్థవంతంగా, సక్రమంగా విజిబుల్ పోలిసింగ్, హైవే మొబైల్ పెట్రోలింగ్, గస్తీలు నిర్వహించడం, రైల్వే సిగ్నల్ పాయింట్ల వద్ద అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారించడం, అవసరమైతే అరెస్టు చేసి, నేరములు జరుగకుండా కట్టడి చేయాలని అధికారులను ఆదేశించారు. గస్తీ నిర్వహించే సిబ్బంది ఎం.ఓ ఆఫెండర్స్‌ను, లాడ్జిలను తనిఖీ చేయాలన్నారు. తాడి, అనకాపల్లి, కశింకోట, ఎలమంచిలి, రేగుపాలెం, నర్సీపట్నం రోడ్డు మరియు గుల్లిపాడు రైల్వే స్టేషన్‌లలో వచ్చిపోయే ట్రైన్స్‌లో ప్రయాణికుల భద్రతకు మరియు రక్షణకు, చర్యలు తీసుకోవాలని, దీనికి శాంతిభద్రతల పోలీసులు, జి.ఆర్.పి., ఆర్.పి.ఎఫ్., పోలీసులు సమన్వయంతో కలిసి పని చేయాలన్నారు. పోలీస్ అధికారులు హైవే పెట్రోలింగ్ బలోపేతం చేసి, ఎక్కడైనా మార్గమధ్యంలో రైలు ఆగినట్టు, లేదా, నెమ్మదిగా వెళుచున్నట్లు సమాచారం ఉంటే, వెంటనే అక్కడ పెట్రోలింగ్ పర్యవేక్షణ ఉండేటట్లు కావలసిన అన్ని చర్యలను సమన్వయంతో ఆలోచించి ముందుకు వెళ్లాలన్నారు. గస్తీ నిర్వహించే సిబ్బంది విధి నిర్వహణలో అవసరమైన అన్ని రకాల జాగ్రత్తలను తీసుకోవాలని సూచించారు. విధులకు హాజరయ్యే ముందు సిబ్బందికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆదేశాలు జారీ చేయడం మరియు విధులు ముగించుకున్న తర్వాత సిబ్బంది యొక్క అభిప్రాయాలను తెలుసుకొని, తద్వారా తగు చర్యలు పై ఖచ్చితంగా ఎస్హెచ్‌ఓ, సీఐలు సమీక్ష చేయాలన్నారు. తద్వారా నేర నియంత్రణ సాధ్యమవుతుందన్నారు.

ఈ సమావేశంలో అదనపు ఎస్పీ (పరిపాలన) బి.విజయ భాస్కర్, అదనపు ఎస్పీ (క్రైమ్స్) పి.సత్యనారాయణ రావు, నర్సీపట్నం సబ్ డివిజన్ అదనపు ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ వి.సుబ్బరాజు, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ కె.వి.సత్యనారాయణ, వాల్తేరు డివిజన్ ఆర్పిఎఫ్ డిఎస్పి చక్రధర్, విశాఖపట్నం జి.ఆర్.పి డిఎస్పి బి.మోహన రావు, ఇన్స్పెక్టర్లు చంద్రశేఖర్, లక్ష్మణ్ మూర్తి, పైడపు నాయుడు, జిల్లా సిఐలు అనకాపల్లి టౌన్ ఎస్.హెచ్.ఓ డి.మోహనరావు, అనకాపల్లి రూరల్ సిఐ టి.రవి కుమార్, నక్కపల్లి సిఐ అప్పన్న బాబు, పాయకరావుపేట ఎస్.హెచ్.ఓ అప్పలరాజు, మరియు సంబంధిత జిల్లా ఎస్హెచ్‌ఓలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# సీఎం జగన్‌ను కలిసిన శ్రీస్వామినారాయణ్ గురుకుల్ ట్రస్ట్ సభ్యులు



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని స్వామినారాయణ్ గురుకుల్ ట్రస్ట్ సభ్యులు కలిశారు.

రాష్ట్రంలో ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటుకు ఈ ట్రస్ట్ సంసిద్ధత వ్యక్తం చేసింది. విశాఖపట్నం, తిరుపతి, పులివెందులలో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటుకు అంగీకారం తెలిపింది. ఈ నేపథ్యంలో బుధవారం ముఖ్యమంత్రిని కలిసిన ట్రస్ట్ సభ్యులు. సెప్టెంబర్ నెలలో తిరుపతి స్కూల్ శంకుస్థాపనకు రావాలని ఆహ్వానించారు. దీనికి ముఖ్యమంత్రి ఆహ్వానం తెలిపారు.

# అణు పరీక్షలను నిర్వహించిన ధీరోదాత్తుడు ఆయన: పురందేశ్వరి



మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి వర్ధంతి కార్యక్రమాన్ని విజయవాడలోని రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. వాజ్ పేయి చిత్రపటానికి బీజేపీ రాష్ట్ర చీఫ్ పురందేశ్వరి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ సేవకు వాజ్ పేయి తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. బీజేపీని అధికారంలోకి తెచ్చిన ఘనత ఆయనదేనని చెప్పారు. సుపరిపాలన అంటేనే వాజ్ పేయి గుర్తొస్తారని అన్నారు. పోఖ్రాన్ అణు పరీక్షలను నిర్వహించిన ధైర్యవంతుడని చెప్పారు. చిన్న వయసులోనే సామాజిక కార్యక్రమాలను చేపట్టారని అన్నారు. అటల్ స్ఫూర్తితో యువత పని చేయాలని చెప్పారు. వాజ్ పేయి చూపిన మార్గంలో నడుస్తామని తెలిపారు.

(మొదటి పేజీ తరువాయిలు)

## నకిలీ వేలిముద్రలతో బ్యాంక్ అకౌంట్ ఖాళీ

చేశారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు విచారణ ప్రారంభించారు. సాంకేతిక పరిజ్ఞానం ద్వారా విచారించగా నకిలీ వేలిముద్రల ద్వారా నగదును డ్రా చేసినట్టు విచారణలో తేలింది. దీంతో నిందితుల వివరాలను పోలీసులు సేకరించి ఐదుగురు అంతర్ జిల్లా సైబర్ నేరగాళ్లను అరెస్టు చేశారు. ఇప్పటివరకు నిందితులు 12 ఖాతాల ద్వారా రూ.5.9 కోట్ల ఆర్థిక లావాదేవీలు జరిపినట్లు గుర్తించామని ఎస్పీ తెలిపారు.

## ప్రత్యర్థులు సైతం మెచ్చుకునే ఆయన వాగ్ధాటి పార్లమెంటును అబ్బురపరిచేది

తనువు చాలించిన వాజ్‌పేయి గురించి ఏమని చెప్పాలి. అందుకేనేమో ఆయన భారతరత్నగా అందరి గుండెల్లో చిర స్థాయిగా నిలిచిపోయారు. ప్రధానమంత్రిగా ఆయన హయాంలో భారత దేశం ఎన్నో విజయాలను చవిచూసింది. అణుపరీక్షలు జరిపి భారతదేశాన్ని అణ్వస్త్ర దేశంగా నిలిపింది ఆయనే' అని పవన్ తన సందేశంలో కొనియాడారు.

## జగనన్న కాలనీ గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి

రోడ్లు, నీటి సదుపాయం మొదలు మౌళిక సదుపాయాలను ఏర్పాటు చేయాలన్నారు. గుత్తేదారులు యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డ్ ఎమినిటీ సెక్రటరీలను స్టేజ్ అప్డేట్ చేయుటలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమీక్ష సమావేశంలో హౌసింగ్ పిడి శ్రీనివాసరావు , గ్రామీణ నీటి సరఫరా ఎస్.ఈ , వివిఎంఆర్‌డిఎ ఎస్.ఈ, ఈ పి డిసిఎల్ ఎస్.ఈ, ఎంపీడీవోలు, వార్డ్ ఎమినిటీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## నేరగాళ్ల కంటే రెండడుగులు ముందుకెళ్లండి

వెనుకబడిపోతాం.

ఎక్కడో ఒక చోట నేరం జరిగితే దాని విచారణ పూర్తి చేసి నివేదిక ఇవ్వడానికి నెలల సమయం పడుతుంది అనేక సార్లు బాధితుడు న్యాయం పొందలేక పోతున్నాడు లేదా న్యాయం కోసం ఆశతో జీవితాంతం అందులోనే ముగుస్తుంది. నేరం జరగకుండా చర్యలు తీసుకోవడమే చాలా ప్రధానం. అలాంటి స్వభావాన్ని సిద్ధం చేయండి. సమాజం ఏం కోరుకుంటుందో దాని కోసం టెక్నాలజీని అభివృద్ధి చేయడం చాలా అవసరం. అలా మనల్ని మనం సిద్ధం చేసుకోకపోతే.. మనం వెనుకబడిపోతాం. సామాన్య ప్రజలకు న్యాయం చేయలేం అంటూ ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తెలిపారు. సీఎం యోగి చెప్పింది ఎవరికో తెలుసా ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ఫోరెన్సిక్ సైన్స్ ఇనిస్టిట్యూట్ 2023-2024 మొదటి అకడమిక్ సెషన్‌లో విద్యార్థులతో ఈ వివరాలను వెల్లడించారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఈ విషయాలు తెలిపారు.

ఉత్తరప్రదేశ్ స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫోరెన్సిక్ సైన్స్‌ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని.. ఈరోజు మొదటి బ్యాచ్ 5 కోర్సులతో ప్రారంభం కావడం సంతోషకరమని హోం శాఖతో పాటు ఆ సంస్థతో అనుబంధం ఉన్నవారు దీన్ని తయారు చేస్తారని సీఎం యోగి తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన క్లాస్ ఇన్‌స్టిట్యూట్‌గా ఈ డిపార్ట్మెంట్ ఎదగాలని సీఎం యోగి ఆకాంక్షించారు.

సమాజంలో సుపరిపాలన, ప్రజాస్వామ్యం వంటి మాటలు వింటున్నామని ప్రజలకు సకాలంలో న్యాయం జరగకపోతే.. న్యాయం అంత సులభం కాదన్నారు సీఎం యోగి. ఇది అంత తేలిక కాదు, ఈ మాటలన్నీ పనికిరానివిగా మారుతాయని.. ఆ స్థాయికి మనం చేరుకోకుంటే ప్రజల వద్ద విశ్వాసం పోతుందన్నారు సీఎం యోగి ఆదిత్యనాథ్. రాజ్యాంగ సంస్థలు, పరిపాలనా వ్యవస్థ నుంచి తొలగించబడ్డాయి. అప్పుడు అది ఎవరికీ అనుకూలంగా ఉండదు. ఈ కోణం నుంచి మనం కూడా మనల్ని మనం అప్‌డేట్ చేసుకోవాలన్నారు. సమయానికి అనుగుణంగా మనం కూడా సిద్ధం కావాలన్నారు సీఎం యోగి.

2017లో మన ప్రభుత్వం వచ్చాక సైబర్ క్రైమ్‌ల సంఖ్య పెరిగిపోతోందని.. దాన్ని సీరియస్‌గా తీసుకోవాలని అప్పట్లో చాలా సార్లు చెప్పుకున్నాం. ఫోరెన్సిక్ వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థిస్తూనే సీఎం యోగి ఆదిత్యనాథ్ నేటికీ నిపుణుల కొరతను చాలా ఉందన్నారు. ప్రతి జిల్లాలో.. ప్రతి పోలీస్ స్టేషన్‌లో సైబర్ హెల్ప్ డెస్క్ ఉండాలని దానిలో నిపుణులు కూడా ఉండాలని అన్నారు.

**విద్యార్థులతో సీఎం యోగి ఆదిత్యనాథ్**

సైబర్ నేరాలకు పాల్పడే వ్యక్తులు ఏ సామాజిక వర్గం వారైనా జాతీ వ్యతిరేక లేదా శాంతిభద్రతలను సవాలుగా మారినా వెంటనే చర్యలు ఉండాలని అన్నారు. సైబర్ నేరాలకు పాల్పడే వ్యక్తుల కంటే మనం రెండడుగులు ముందుకు ఆలోచించడం అలవాటు చేసుకోవాలని సీఎం యోగి ఆదిత్యనాథ్ సూచించారు. ఒక అడుగు ముందుకు వేస్తే మీరు దానిని నియంత్రించగలుగుతారు మీరు రెండడుగులు వెనక్కి ఉంటే, అది మిమ్మల్ని నియంత్రిస్తుంది. అది మీ ఆలోచనా సామర్థ్యాన్నితగ్గిస్తుందన్నారు. అదే మనం వారికంటే మరో రెండు అడుగులు ముందుంటే అలాంటి నేరాలు జరగకుండా అడ్డుకట్ట వేయవచ్చన్నారు.

ఏదైనా ప్రపంచ స్థాయి సంస్థ అధ్యయనం, పరిశోధన ద్వారా తమను తాము తీర్చిదిద్దుకుంటే మంచిదన్నారు. అది ముందుకు సాగే అవకాశాలను పెంచుతుందన్నారు. ఈ రంగంలో AI, మెషిన్ లెర్నింగ్ కోర్సును నిర్వహిస్తే మొత్తం వ్యవస్థ ఎలా నిర్వహించబడుతుందో మీరు చూస్తారని ఆయన అన్నారు.

## విశ్వకర్మ పథకానికి కేబినెట్ ఓకే

చేతివృత్తుల వారికి రాయితీపై రుణాలు మంజూరు చేయనున్నాం. గరిష్ఠంగా 5శాతం వడ్డీరేటుతో ఈ రుణాలు పొందొచ్చు. ఇందుకోసం రూ.13వేల కోట్లను కేంద్రం వెచ్చించనుంది" అని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. చేతివృత్తులు నేర్చుకోవాలనే ఆసక్తి ఉన్నవారి కోసం ఈ పథకం కింద రెండు శిక్షణ కార్యక్రమాలను తీసుకురానున్నట్లు వెల్లడించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి దరఖాస్తు చేసుకున్న వారికి రోజుకు రూ.500 ఉపకార వేతనంతో మెరుగైన శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణ తర్వాత పరికరాల కొనుగోలు కోసం రూ.15వేల ఆర్థిక సాయం అందించనున్నట్లు చెప్పారు.

ఆ తర్వాత వడ్డీపై రాయితీతో తొలుత రూ.లక్ష రుణం ఇవ్వనున్నట్లు వెల్లడించారు. తొలి విడత సద్వినియోగం చేసుకుంటే రెండో విడత కింద రూ.2లక్ష రుణం మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఈ పథకంతో ఓబీసీ సామాజిక వర్గానికి చెందిన సంప్రదాయ కళాకారులు, చేనేతకారులు, స్వర్ణకారులు, వడ్రంగులు, రజకులు, క్షురకుల కుటుంబాలకు లబ్ధి చేకూరనున్నట్లు కేంద్రమంత్రి వెల్లడించారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా సెప్టెంబరు 17 నుంచి ఈ పథకాన్ని ప్రారంభించనున్నారు.

**హరిత మొబిలిటీకి గ్రీన్ సిగ్నల్**

పట్టణ ప్రాంతాల్లో కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు రవాణా వ్యవస్థను మరింత పటిష్టం చేసేలా కేంద్ర ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగానే 'పీఎం ఈ-బస్ సేవ' పథకానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ పథకం కింద దేశవ్యాప్తంగా 10వేల ఈ-బస్సులు అందుబాటులోకి తేవాలని నిర్ణయించింది.

పబ్లిక్-ప్రైవేటు భాగస్వామ్యంతో 169 పట్టణాల్లో ఈ బస్సులను నడపనున్నట్లు కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ వెల్లడించారు. ఇందుకోసం రూ.57,613కోట్లు వెచ్చించనున్నట్లు తెలిపారు. ఇందులో రూ.20వేల కోట్లను కేంద్ర ప్రభుత్వమే సమకూర్చనున్నట్లు పేర్కొన్నారు.

**డిజిటల్ ఇండియాకు ఆమోదం**

డిజిటల్ ఇండియా పథకానికి కేంద్ర మంత్రివర్గం నేడు ఆమోదం తెలిపింది. ఇందుకోసం రూ.14,903 కోట్లు కేటాయించినట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఈ ప్రాజెక్టు కింద 5.25లక్షల మంది ఐటీ ఉద్యోగులకు నైపుణ్యాలను మెరుగుపర్చనున్నట్లు తెలిపారు. దీంతో పాటు మరో 9 సూపర్ కంప్యూటర్లను అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు.

**ఏడు మల్టీ-ట్రాకింగ్ ప్రాజెక్టులకు ఓకే**

దేశంలో రైల్వే లైన్ల విస్తరణ, రైళ్ల రాకపోకలను క్రమబద్ధీకరించడం, రద్దీని తగ్గించడం కోసం ఏడు మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రూ.32,500కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టులను పట్టాలెక్కించనుంది. వీటి కింద ఉత్తరప్రదేశ్, బిహార్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్, ఒడిశా, ఝార?ండ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లోని 35 జిల్లాల పరిధిలో ప్రస్తుతమున్న రైల్వే నెట్‌వర్క్‌ను విస్తరించనున్నట్లు కేంద్రమంత్రి వెల్లడించారు.

## కులవృత్తులవారికి ప్రయోజనం కలిగించే 'పీఎం విశ్వకర్మ పథకం

స్థాయి, ప్రాప్యతను మెరుగుపరచడం, దేశీయ, ప్రపంచ విలువ గొలుసుతో వాటిని ఏకీకృతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. దీని వల్ల అటువంటి కార్మికులకు ఆర్థిక సాధికారత ఉంటుంది, ముఖ్యంగా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఇతర వెనుకబడిన వర్గాలు, మహిళలు, ట్రాన్స్‌జెండర్లు, సమాజంలోని ఇతర బలహీన వర్గాలకు చెందినవారు.

**విశ్వకర్మ యోజన అంటే ఏంటి? ఎవరికి లాభం?**

ఈ పథకం ద్వారా సంప్రదాయ పనులు చేసే వారు ఆర్థికంగా బలోపేతం అవుతారు. ఈ పథకం ద్వారా, శిక్షణ అందించడం, ఆధునిక పద్ధతుల గురించి సమాచారం, బ్రాండ్ ప్రమోషన్, స్థానిక, ప్రపంచ మార్కెట్‌లతో అనుబంధం పెంచడం. డిజిటల్ చెల్లింపులు. సామాజిక భద్రత కోసం ఏర్పాటు చేయనున్నారు. దేశంలోని ప్రతి మూలలో విశ్వకర్మ సంస్థాగత మద్దతును ప్రభుత్వం అందించనుంది. ఇది రుణాలు తీసుకోవడాన్ని సులభతరం చేస్తుంది. అలాగే నైపుణ్యాలు, సాంకేతికతలు, డిజిటల్ సాధికారత, ముడి పదార్థాలు, మార్కెటింగ్ రంగంలో సహాయం చేస్తుంది.

విశేషమేంటంటే, 2023లో బడ్జెట్‌ను సమర్పించిన తర్వాత ప్రధాని మోదీ 'పీఎం విశ్వకర్మ కౌశల్ సమ్మాన్' అనే అంశంపై వెబ్‌నార్‌లో ప్రసంగించారు. కోట్లాది మంది భారతీయుల నైపుణ్యం, నైపుణ్యానికి వెబ్‌నార్ అంకితమైందని అందులో ఆయన అన్నారు. స్కిల్ ఇండియా మిషన్ స్కిల్ ఎంప్లాయ్‌మెంట్ సెంటర్ ద్వారా కోట్లాది మంది యువతకు నైపుణ్యాలను అందించడంతోపాటు ఉపాధి అవకాశాలను కల్పించడం. దీనితో పాటు, విశ్వకర్మ కౌశల్ సమ్మాన్ యోజన లేదా ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన కూడా ఇదే ఆలోచన ఫలితమని చెప్పబడింది. ఈ పథకం ఆవశ్యకత 'విశ్వకర్మ' పేరు సమర్థన గురించి మాట్లాడిన ప్రధాన మంత్రి, భారతీయ తత్వానికి భగవంతుడు విశ్వకర్మ ఉన్నత స్థానం.. పనిముట్లతో పని చేసే వారి పట్ల గౌరవం ఉన్న గొప్ప సంప్రదాయం ఉందని అన్నారు.

విశాఖ సమాచారమ్

గురువారం 17-08-2023

# రామకృష్ణ పరమహంస

హిందూ సన్యాసి మరియు తత్వవేత్త శ్రీ రామకృష్ణ పరమహంస, (పుట్టినప్పుడు పేరు గదాధర్ ఛటోపాధ్యాయ) (ఫిబ్రవరి 18, 1836 - ఆగష్టు 16, 1886) ఒక ఆధ్యాత్మిక గురువు. విభిన్న మతాలు భగవంతుడిని చేరడానికి విభిన్న మార్గాలు అని అనుభవపూర్వకంగా మొట్టమొదటిసారిగా ప్రపంచానికి చాటిచెప్పిన వ్యక్తి. 19వ శతాబ్దపు "బెంగాల్ సాంస్కృతిక పునరుజ్జీవనం"లో ఈయన ప్రభావము చాలా ఉంది.

రామకృష్ణ పరమహంస జననం ఫిబ్రవరి 18, 1836 కామార్పుకూర్, పశ్చిమ బెంగాల్ మరణం ఆగష్టు 16, 1886 కాశీపూర్‌లోని ఒక ఉద్యాన గృహంలో భారతదేశములో మతగురువుల బోధనలకు ఎక్కువ ప్రాముఖ్యాన్ని ఇచ్చి, తేదీలు, ఇతర విషయాలకు తక్కువ ప్రాముఖ్యతను ఇస్తారు. కాని రామకృష్ణుని జీవితములోని చాలా విషయములకు ఎన్నో ఆధారములు ఉన్నాయి. చాలా మంది రామకృష్ణుని శిష్యులు ఉన్నత విద్యావంతులు, ఆధారములు దొరకనిదే విషయములు ప్రకటించకుండా ఉండడము దీనికి కారణము. అతని శిష్యుడు స్వామీ శారదానంద రామకృష్ణుని చుట్టూ పెరుగుతూ ఆతని జీవితచరిత్రను చాలా మటుకు రచించాడు.

**బాల్యము** : రామకృష్ణులకు తల్లిదండ్రులు పెట్టిన పేరు గదాధరుడు. గదాధర్ క్రీ.శ 1836, ఫిబ్రవరి 18న పశ్చిమ బెంగాల్ లోని హుగ్లీ జిల్లాలోని కామార్పుకూర్ అనే కుగ్రామంలో జన్మించారు. వీరి తల్లిదండ్రులు క్షుదీరామ్, చంద్రమణిదేవి. వీరు చాలా పేద బ్రాహ్మణులైనప్పటికీ ధార్మికులు. గదాధరుడు అందగాడు, బాల్యం నుండే ఇతనికి లలితకళలు, చిత్రలేఖనములో గల ప్రవేశము వలన వారి గ్రామంలో ఇతనికి మంచిపేరు ఉండేది. అయితే చదువు మీద కానీ, ధన సంపాదన మీద కానీ ఆసక్తి చూపించేవాడు కాదు. ప్రకృతిని ప్రేమిస్తూ, గ్రామం బయట పండ్ల తోటలలో స్నేహితులతో కలసి సమయాన్ని గడిపేవాడు. దానివలన చదువు అబ్బలేదు. పూరీకి వెళ్ళు సాధువులు వీరి గ్రామం గుండా వెళ్ళేవారు. వారు ఆ గ్రామంలో ఆగి ప్రసంగించేటప్పుడు రామకృష్ణుడు ఎంతో శ్రద్ధగా వినేవాడు. వారికి సేవలు చేసి వారి మత వాగ్యుద్ధాలను ఆసక్తితో వినేవాడు.

ఉపనయనము కాగానే బ్రాహ్మణునిగా మొదటి భిక్ష, ఒక శూద్ర యువతి దగ్గర పొందుతానని అనడము చాలా మందికి ఆశ్చర్యము కలిగించింది. బ్రాహ్మణుని వద్దనే మొదటి భిక్ష పొందవలననే నియమాన్ని ఎంత వాదించినా, ఎంత మంది చెప్పినా, కన్నీరు కార్చినా వినకుండా ఆ యువతికి మాట ఇచ్చానని తాను ఆడిన మాట తప్పాక ఎటువంటి బ్రాహ్మణుడవుతాడని ప్రశ్నించాడు. చివరికి ఆతని జ్యేష్ట సోదరుడు రామ్‌కుమార్ తండ్రి మరణము తరువాత అంగీకరించెను.

ఇంతలో కుటుంబ ఆర్థిక పరిస్థితి రోజు రోజుకూ దిగజారుతూ వచ్చింది. రామ్‌కుమార్ కలకత్తాలో సంస్కృత పాఠశాల నడుపుతూ, కొన్ని కుటుంబాలకు పౌరోహిత్యము చేస్తూ ఉండేవాడు. ఆ కాలములో రాణీ రాషమోణి అనే ధనిక యువతి, దక్షిణేశ్వర్ కాళీ మాత గుడి కట్టించి రామ్‌కుమార్‌ను పురోహితుడుగా ఉండమని కోరింది. రామ్‌కుమార్ దానికి అంగీకరించాడు. కొంత ప్రోద్బలముతో గదాధర్ దేవతను అలంకరించడానికి ఒప్పుకున్నాడు. రామ్‌కుమార్ మరణించిన తరువాత రామకృష్ణుడు పూజారిగా బాధ్యతలను తీసుకొన్నాడు.

**పూజారి జీవితము**: మొదట తిరస్కరించినా తర్వాత అన్నగారికి సహాయంగా రామకృష్ణులు దక్షిణేశ్వర కాళికాలయములో పూజలు, సేవచేసేవాడు. గుడిలో ఉన్నది నిజంగా రాతి విగ్రహమేనా లేక సజీవమూర్తా అని తెలుసుకోవడానికి ప్రయత్నించాడు. ఒకవేళ సజీవ దేవతను పూజిస్తే కనుక ఆ దేవత ఎందుకు సమాధానము ఇవ్వడము లేదు? అనుకొనేవాడు. ఈ ప్రశ్న ఆతనిని రాత్రి, పగలు కలచివేసింది. ఇక కాళికా దేవిని ప్రత్యక్షము కమ్మని తీవ్రమైన మొరలతో ప్రార్థించడము మొదలుపెట్టాడు. తీవ్ర భక్తిభావంలో నిమగ్నమయ్యి రేయింబవళ్ళు అమ్మవారి ధ్యాసలోనే ఉండేవాడు. రాత్రిళ్ళు అడవిలో కూర్చొని ప్రార్థించేవాడు. ఒకనాడు అమ్మవారి దర్శనము పొందాడు. అప్పటి నుండి నిరంతరమూ అమ్మవారి దర్శనభాగ్యం పొందేవాడు. నిజంగా ఒక మనిషికి చేసే సేవల లాగానే అమ్మవారి విగ్రహాన్ని పూజించేవాడు. ఇంకా తృప్తి పొందక ఇతర మతములలో పరమ సత్యమును తెలిసికొనుటకై ప్రార్థించేవాడు. కొంత మంది గురువులు ఆతని దగ్గరకు వచ్చి అన్ని మతములలో పరమ సత్యము సాక్షాత్కరించుకున్నాడని గ్రహించారు. ఈ మాట అన్ని ఊళ్ళలో వ్యాప్తి చెంది అన్ని మతముల వారు రామకృష్ణుని దర్శనానికి వచ్చేవారు.

**గురువులు, సాధనలు** : కాలక్రమంలో తోతాపురి అను నాగా సాంప్రదాయపు సాధువు వీరికి అద్వైతజ్ఞానం ఉపదేశించారు. వీరి గురువుగారు చిన్నప్పటినుండి కష్టపడి సాధించిన నిర్వికల్ప సమాధిస్థితిని రామకృష్ణులు కేవలం మూడు రోజులలోనే పొందారు. తర్వాత భైరవీ బ్రాహ్మణి అనే ఆమె వీరికి భక్తిభావంలో భగవత్ సాక్షాత్కారమును ఉపదేశించారు. ఈ విధంగా భగవత్, ఆత్మ సాక్షాత్కారం పొందిన తర్వాత ఇస్లాం, క్రైస్తవ మార్గాలలో కూడా సాధన చేసి ఆ మార్గాలలోకూడా ఫలితం పొందారు. అలా అన్నిమతాల సారాంశం ఒక్కటే అని అనుభవపూర్వకంగా గ్రహించారు.

**వైవాహిక జీవితము**: కామార్పుకూర్‌లో రామకృష్ణుడు దక్షిణేశ్వర్ లో ఆత్మజ్ఞాన అభ్యాసములతో పిచ్చివాడై పోయాడని పుకారు వచ్చింది. ఊరివారు రామకృష్ణుని తల్లితో ఆతనికి వివాహము చెయ్యమని, దానితో సంసారిక బాధ్యతలలో పడగలడని చెప్పారు. వివాహమునకు అభ్యంతరము చెప్పక పోవడమే కాకుండా, మూడు మైళ్ళ దూరములో ఉన్న జయరాంబాటి గ్రామంలో రామచంద్ర ముఖర్జీ ఇంట్లో పెళ్ళికూతురు దొరుకుతుందని చెప్పాడు. 5 ఏళ్ళ శారదా దేవితో ఆతని పెళ్ళి నిశ్చయమైనది. శారద రామకృష్ణుని మొదటి శిష్యురాలు. తాను గురువుల వద్ద నేర్చుకున్న విద్యలన్నీ ఆమెకు నేర్పారు. ఆమె గ్రహణ శక్తికి మెచ్చి ఆమెను త్రిపుర సుందరి శక్తిగా పూజించడము మొదలు పెట్టాడు. ఆమెను సాక్షాత్ కాళికాదేవిలా భావించి పూజించారు. ఆమెను కూడా తనంతటి వారిగా తీర్చిదిద్దారు.

ఆమె పరిత్యాగము రామకృష్ణుని పరిత్యాగము వలే శిష్యులందరికి ప్రస్ఫుటముగా కనపడేది. వారిద్దరి సంబంధము సామాన్య మానవులు అర్థము చేసుకోలేరని భావించేవారు. చాలా కాలము ఆమెతో గడిపిన తరువాత రామకృష్ణుడు వారి బంధము ఆధ్యాత్మికమైనదని నిర్ణయించారు. శిష్యులందరూ వారు దినసరి జీవితాన్ని పంచుకున్నపటికీ, ఒకరి దగ్గర ఒకరు ఉన్నపుడు మటుకు ఆధ్యాత్మికత కంటే ఏ ఇతర విషయాల పై మనస్సు పోయేది కాదని భావించేవారు.

# ఇంటింటి సర్వేకి ఐదు రోజులే గడువు



**విజయనగరం:** ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా చేపట్టిన ఇంటింటి సర్వేకి కేవలం ఐదు రోజులే గడువు ఉందని, ఆ లోగా పని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులతో మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లో సమావేశాన్ని నిర్వహించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ, ఇంటింటి సర్వేపై నియోజకవర్గాల వారీగా, మండలాల వారీగా సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటింటి సర్వేకి ఎక్కువ సమయం లేదని, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాల్సిందేనని స్పష్టం చేశారు. అర్హత ఉన్న ప్రతీఒక్కరికీ ఓటు కల్పించాలని, అలాగే అనర్హులందరినీ తొలగించాలని ఆదేశించారు. ఓటు తొలగించేటప్పుడు తప్పనిసరిగా ఫారమ్ 7 దరఖాస్తు తీసుకోవాలని, డెత్ సర్టిఫికేట్ లేదా ఏదో ఒక ధృవపత్రం కూడా ఉండాలని, వాటిని ఫైల్ చేయాలని సూచించారు. ఒక కుటుంబ ఓట్లు, ఒక అపార్ట్‌మెంట్ లేదా గ్రూప్ హౌస్ ఓట్లు ఒకే పోలింగ్ స్టేషన్లో ఉండేలా రేషనలైజేషన్ చేయాలని చెప్పారు. విజయనగరం, బొబ్బిలి నియోజకవర్గాల్లో ప్రక్రియ కొంత నెమ్మదిగా సాగుతోందని, వేగవంతం చేయాలని ఆదేశించారు. ఎటువంటి తప్పులు లేని, ఆరోగ్యకరమైన ఓటర్ల జాబితాలను రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశాల్లో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, ట్రైనీ కలెక్టర్ వెంకట త్రివినాగ్, డిఆర్ఓ ఎం.గణపతిరావు, ఆర్‌డిఓలు ఎంవి సూర్యకళ, ఎం.అప్పారావు, శేషశైలజ, స్పెషల్ డిప్యుటీ కలెక్టర్లు బి.సుదర్శనదొర, నూకరాజు, పద్మలత, నియోజకవర్గ కేంద్రాల తాశిల్దార్లు, డిటిలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు రొంగలి పోతన్న, శ్రీనివాస రెడ్డి, సతీష్‌కుమార్, దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా రంగం భావోద్వేగంతో ముడిపడినది : కేంద్ర మంత్రి హర్దీప్

**విజయవాడ, (పీఐబీ):** భారతదేశ 77 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వివిధ క్రీడా విభాగాల్లో రాణించి భారతదేశానికి కీర్తిని సాధించిన క్రీడాకారులతో కూడిన భారత జాతీయ గీతాన్ని కేంద్ర గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాలు, పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి విడుదల చేశారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ జాతీయ గీతాన్ని రూపొందించడానికి సహకరించింది.

ఈ సందర్భంగా హర్దీప్ సింగ్ పూరి మాట్లాడుతూ "భారతదేశంలో క్రీడలు భావోద్వేగంతో ముడిపడి ఉన్నాయి . భారతదేశ క్రీడా ప్రతిభను వెలికి తీసి దేశాన్ని ప్రపంచ వేదికపై ముందుకు తీసుకెళ్లడానికి ప్రభుత్వం చర్యలు అమలు చేస్తోంది. క్రీడారంగంలో గెలుపు ఓటమి కాదు, క్రీడా స్ఫూర్తి ముఖ్యం. క్రీడాకారుల క్రీడాస్ఫూర్తి దేశానికి గౌరవాన్ని తీసుకు వస్తుంది. స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఇండియన్ ఆయిల్ ప్రారంభించిన క్రీడా గీతం, క్రీడల పట్ల దేశం అభిరుచిని పెంపొందించి క్రీడల అభివృద్ధికి సహకరిస్తుంది. పారా-అథ్లెటిక్స్‌తో సహా అన్ని క్రీడలకు ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని ప్రతిబింబిస్తుంది. 'దేశానికి ప్రాధాన్యత ఎల్లపుడూ దేశానికి మొదటి ప్రాధాన్యత' అనే సారాంశాన్ని ప్రతిబింబిస్తుంది"అని అన్నారు. 'దేశానికి ప్రాధాన్యత ఎల్లపుడూ దేశానికి మొదటి ప్రాధాన్యత' అన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆశయం సాకారం అయ్యేలా చూసేందుకు వీడియో రూపొందించారు.

పూరి 'జయ హే' అనే పేరుతో ఒక స్ఫూర్తిదాయకమైన మ్యూజిక్ వీడియోను కూడా ఆవిష్కరించారు, 'దేశానికి ప్రాధాన్యత ఎల్లపుడూ దేశానికి మొదటి ప్రాధాన్యత' అని సూచించే సృజనాత్మక వ్యక్తీకరణ, జీవితంలోని ప్రతి కోణాన్ని, సమగ్ర పురోగతిని సూచించే విధంగా వీడియోని రూపొందించారు.

ప్రపంచ క్రీడా రంగంలో భారతదేశానికి గుర్తింపు సాధించడానికి అంకితభావం, నిబద్ధతతో అథ్లెట్లు చేసిన కృషిని కళ్ళకు కట్టే విధంగా వీడియో రూపొందింది. యుక్త వయస్సులో నైపుణ్యం సాధించి, అపూర్వ విజయాలు సాధించడానికి కృషి చేస్తున్న వారికి స్ఫూర్తి లక్ష్యంగా వీడియో ను సిద్ధం చేశారు.

# ధాన్యం సేకరణ కేంద్రాలపై రైతులకు అవగాహన కల్పించండి : ఇలక్కియ

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** ఖరీఫ్ 2023-24 సీజన్‌కు సంబంధించి రైతులు వారు పండించిన ధాన్యానికి కనీస మద్దతు ధర పొందుటకు ప్రభుత్వం కల్పించిన సదుపాయాలు, ధాన్యం సేకరణ కేంద్రాల నిర్వహణపై కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ బుధవారం కలెక్టరేట్లో జిల్లా వ్యవసాయాధికారి, లీగల్ మెట్రాలజీ డిప్యూటీ కంట్రోలర్, జిల్లా పౌర సరఫరాల మేనేజర్, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి, జిల్లా పౌర సరఫరాల అధికారి, మార్కెటింగ్ అసిస్టెంట్ డైరెక్టర్, లేబర్ డిపార్ట్మెంట్, రీజనల్ ట్రాన్స్ పోర్ట్ అధికారి తదితర అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఇలక్కియ మాట్లాడుతూ ధాన్యం



సేకరణ కేంద్రాలపై దృష్టిసారించాలని, ముఖ్యంగా రైతు భరోసా కేంద్రం, మిల్లుల వద్ద తేమ శాతాన్ని ఒకే విధంగా ఉండేవిధంగా చూసేందుకు ఒకే విధమైన యంత్రాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ-క్రాప్లో రైతులు పంట నమోదుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గోనె సంచుల నిల్వకు ప్రతి మండలంలోనూ తగిన గోదాము ఉండే విధంగా చూడాలని ఆదేశించారు. మిల్లుల నుండి 50 శాతం గోనె సంచులు ఈ గోదాములలో ఉండే విధంగా చూడాలన్నారు. ధాన్యం సేకరణపై అవగాహన కల్పించే విధంగా వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా కార్యక్రమాలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ ఇలక్కియ సూచించారు. సమావేశంలో పౌర సరఫరాల జిల్లా మేనేజర్ డి.పుష్పమణి, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.విజయ్కుమార్, డీఎస్వో ఎంవీ ప్రసాద్, డీసీవో దుర్గాప్రసాద్, ఆర్టీవో పి.సాయిప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

# కాలువలు ప్రతిరోజు శుభ్రపరచండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగరంలోని ప్రధాన కాలువలతో పాటు చిన్న చిన్న కాలువలను ప్రతిరోజూ శుభ్ర పరచాలని జివిఎంసి కమిషనర్ సీ ఎం సాయికాంత్ వర్మ ప్రజా ఆరోగ్యపు అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 3వ జోన్, 14వ వార్డు పరిధిలోని సీతమ్మధార, రామకృష్ణారాజు నగర్, బాలయ్య శాస్త్రి లే-అవుట్, పోర్ట్ స్టేడియం పరిసర ప్రాంతాలలో వార్డ్ కార్పొరేటర్ అనిల్ కుమార్ రాజుతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని నగరములో ప్రధాన కాలువలతో పాటు చిన్న చిన్న కాలువలను ప్రతిరోజు శుభ్రపరచాలని అధికారులను ఆదేశించామన్నారు. వార్డులో పారిశుధ్య పనులు సరిగా నిర్వహించడం లేదని, చెత్త కుప్పలు ఎక్కడపడితే అక్కడ కనిపిస్తున్నాయని వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ చెత్తకుప్పలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. భూగర్భ డ్రైనేజీ కనెక్షన్లతో పాటు అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద నిర్మిస్తున్న కల్వర్టు మరమ్మత్తు పనులు వారం రోజుల్లో పూర్తి చేయాలని, రామకృష్ణరాజు నగరలో కల్వర్టు నిర్మించేందుకు చర్యలు చేపట్టాలని, నరసింహనగర్ రైతుబజార్ రోడ్డు 60 అడుగుల నుండి 80 అడుగులు విస్తరణ కొరకు పోర్టు అధికారులతో మాట్లాడి రోడ్డు విస్తరణ జరిగే విధంగా చూడాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం 23వ వార్డు పరిధిలోని సీతమ్మధార ప్రాంతాన్ని సందర్శించి ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలం నుండి ఈనాడు ఆఫీస్ వరకు అకర్ష జోన్ ఏర్పాటు చేసి రైతు బజార్ వద్ద ఉన్న తోపుడు బండ్ల వారికి కేటాయించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు.

ఈ పర్యటనలో పట్టణ ప్రణాళిక అధికారి సునీత, ప్రధాన వైద్యాధికారి నరేష్ కుమార్, జోనల్ కమిషనర్ విజయలక్ష్మి, పర్యవేక్షక ఇంజనీరు సత్యనారాయణ రాజ్, ఏఎంఓహెచ్ డాక్టర్ రాజేష్, కార్యనిర్వాహక ఇంజనీర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# "భారతీయుడు - భారతీయత"

భారతీయుడు, భావి భారత, దేశానికే కాదు, ఉజ్వల విశ్వ మానవాళికి మార్గ నిర్దేశకుడు.

భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు అటువంటివి.

నియమ నిబంధనలు, కట్టు బాట్లకు పుట్టినిల్లు మన భారత దేశం.

కుటుంబ వ్యవస్థ, వివాహ వ్యవస్థ, కుల వృత్తులు, ప్రజాస్వామ్యం, ఆర్థిక ఎదుగుదల, వ్యవసాయం, స్వేచ్ఛ, విద్య, వైద్యం, పా రిశ్రామికీకరణ ఒక ప్రక్క, మరొక ప్రక్క దైవారాధన, ప్రకృతి పరిరక్షణ, నదులు, వృక్షాలు, పశు సంపద, గుడులు, పుణ్య క్షేత్రాల సందర్శన, ఆరాధన, ఆయుర్వేదం, ఆరోగ్యం, యోగా విద్య, ధర్మ నిరతి, విచక్షణ, వివేకవంత జీవనం సాగించటం ఇవన్నీ కేవలం భారతీయులకే సొంతం.

ధనార్జన, జనార్జన, దానధర్మాలు, కొందరికి సమాజం యెడల, బాధ్యత వారి కర్తవ్యం గా భావిస్తాడు, భారతీయుడు.

విదేశీ విద్య, కేంద్ర ప్రభుత్వ పాలనా విధానం, రాజ్యాంగం, చట్టాలు, చేపట్టే చర్యలు, విధి విధానాలు, దేశ భద్రత, రక్షణ రంగం, సాంకేతికత, Makein ఇండియా.

ఆర్టికల్ 370 రద్దు తలాక్‌కి తెగింపైన ముగింపు, ఆర్థిక విధానం, నోట్ల రద్దు, పాలనలో పారదర్శకత, డిజిటల్ బ్యాంకింగ్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, నిన్నటి ఐపీసీ, CRPC చట్టాల సవరణ, విదేశాలతో సత్సంబంధాలు సమయస్ఫూర్తి, అవినీతి రహిత పాలన ఇందుకు నిలువెత్తు నిదర్శనం.

భారతీయులం మేము అని సగర్వం గా చెప్పుకుందాం, స్వశక్తి తో ముందుకు ప్రపంచ వ్యాప్తంగా దూసుకు పోదాం.

**77 వ భారత స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో.**

డా. నండూరి రామకృష్ణ,

# "తరాలు ....అంతరాలు"

ఈ తరం, నేటి తరం, యువ తరంను అవగతం చేసుకోవడం ఎవరి తరం?

భాష, వేషం, వస్త్ర ధారణ, ఆహారం, వ్యవహారం, నడక, నడత, అంతు పట్టదు.

మారుతున్న కాలం మరుగున పడుతున్న విలువలు.

సంస్కృతీ సంప్రదాయాలకు, ఆచార వ్యవహారాలకు తిలోదకాలు. తెగిపోతున్న బంధాలు, బంధుత్వాలు.

పార్కులు, బీచులు, తిరుగుళ్ళు, చిరుతిళ్ళు, సినిమాలు, షికార్లు, పబ్ లు, చిందులు, పొందులు, సెల్లుఫోన్లు, చాటింగ్ లు, చీటింగులు, మీటింగులు, ఈటింగులు, డేటింగులు. ఎవరి చెప్పు చేతలలో లేని నేటి యువ తరం.

తీరాలు దాటుతూ విపరీత ధోరణులతో వారికి వారే ప్రేమ వివాహాలు, దశ, దిశ గమ్యం తెలియని అవివేక, అంతు చిక్కని మనస్కులు.

మోహం, వ్యామోహం తీరగానే బెడిసి కొట్టి, హత్యలు, ఆత్మ హత్యలు. కాకపోతే విడాకులు. తల్లి తండ్రులకు మిగిల్చే శోకం.

వీటికి కారణం తల్లితండ్రుల పర్యవేక్షణ లేని పెంపక లోపమా!

లేక ఒకరిని చూసి మరొకరి వేళం వెర్రా!

అంతుచిక్కని అంతరంగాలు ఆవేశపూరిత నిర్ణయాలు విలువైన జీవితాలను బుగ్గిపాలు చేసుకుంటున్న నేటి యువతరం, భావితరం.

డా. నండూరి రామకృష్ణ,

## యుద్ధ ప్రాతిపదికన పరిష్కారాలు




**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** 41 డివిజన్ లో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్ర శేఖర రెడ్డి ఆదేశాల మేరకు వైకాపా నాయకులు గోడి వెంకట్ ప్రతిరోజూ పలు వీధుల్లో పర్యటించి స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరిస్తున్నారు. డివిజన్‌లో దాంట్ల వారి వీధిలో పబ్లిక్ కొళాయి రిపేర్‌తో ప్రజల తాగునీటి ఇబ్బందులను గమనించి, మున్సిపల్ కార్పొరేషన్ వాటర్ వర్క్స్ అధికారులకు తెలియజేయగా బుధవారం మధ్యాహ్నం తాగునీరు కుళాయి బాగుచేసి తాగునీరు సమస్యను పరిష్కరించారు. కుళాయి రిపేర్ సామాన్లు స్వచ్ఛందంగా గోడి వెంకట్ ఏర్పాటు చేసినందుకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానికులు, మున్సిపల్ వాటర్ వర్క్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతిపక్షాల విమర్శలను తొప్పికొట్టండి-ఎమ్మెల్యే



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** పట్టణ మున్సిపాలిటీ గుర్రప్ప కళ్యాణ మండపంలో బుధవారం నియోజకవర్గములో గల నాలుగు మండలాల గృహ సారథులు, కన్వీనర్లకు తమ ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత బీమా సదుపాయంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గములో గల నాలుగు మండలాలకు సంభందించిన కీలక వ్యక్తులంతా ఈ సమావేశంలో ఉన్నారని ప్రతిపక్షాలు ఎన్ని కుయుక్తులు పన్నినా వాటన్నింటినీ తిప్పికొట్టాలని, ముఖ్యంగా ప్రతిపక్ష నేతలు తమ పర్యటనలలో ఇస్తున్న ఉపన్యాసాలలో ఈసారి ఎన్నికల్లో గొడవలు జరుగుతాయని అంటున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ లో ఇటువంటి హింసా వాతావరణాన్ని వాళ్ళు సృష్టిస్తున్నారని ఇప్పటివరకు తానెప్పుడూ ఇలాంటి హింసాత్మకమైన వ్యాఖ్యలను వినలేదని ఆ ఉపన్యాసాలు విని యువత రెచ్చిపోకూడాదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైసిపి అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, నియోజకవర్గ పరిశీలకులు రొంగలి జగన్నాథం, మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ, యలమంచిలి మున్సిపాలిటీ సచివాలయ కన్వీనర్ కర్రి శివ, నాలుగు మండలాల జెడ్పిటిసిలు, ఎంపీపీలు, పట్టణ వైసిపి అధ్యక్షులు బొద్దపు ఎర్రయ్య దొర, గృహ సారథులు, కన్వీనర్‌లు తదితరులు పాల్గొన్నారు.

# మొటిమలు, మచ్చల నివారిణి రోజ్ వాటర్



వర్షాకాలంలో చర్మంపై అనేక రకాల సమస్యలు కనిపిస్తాయి. వర్షాకాలంలో ముఖంపై మొటిమలు, మచ్చలు రావడం సర్వసాధారణం. మహిళలు ముఖంపై వచ్చే మొటిమలు మరియు మొటిమలను వదిలించుకోవడానికి బ్యూటీ క్రీమ్‌ను ఉపయోగిస్తారు. అయితే దీని తర్వాత కూడా మొటిమలు పోతాయని గ్యారెంటీ లేదు.

మీరు మొటిమలు మరియు మచ్చలతో కూడా ఇబ్బంది పడుతుంటే, ఈ హెూం రెమెడీ మీకు చాలా సహాయకారిగా ఉంటుంది. ముఖంపై వచ్చే మొటిమలను తగ్గించుకోవడానికి రోజ్ వాటర్ ను ఉపయోగించవచ్చు. రోజ్ వాటర్ ముఖం యొక్క pH స్థాయిని సమతుల్యం చేస్తుంది, ఇది ముఖంపై మొటిమలను తగ్గిస్తుంది.

**మొటిమలకు గులాబీని ఉపయోగించడం**

రోజ్ వాటర్‌లో ఆస్ట్రింజెంట్ లక్షణాలు కనిపిస్తాయి, ఇది చర్మానికి టోనర్‌గా పనిచేస్తుంది. ఇది మీ చర్మంలోని మురికిని మరియు సూక్ష్మక్రిములను తొలగిస్తుంది, రంధ్రాలను తెరుస్తుంది మరియు ముఖాన్ని లోతుగా శుభ్రపరుస్తుంది. వదులైన చర్మం కూడా రోజ్ వాటర్ ఉపయోగించి బిగుతుగా ఉంటుంది. రోజ్ వాటర్ వాడటం వల్ల మొటిమల నొప్పి కూడా తగ్గుతుంది.

**రోజ్ వాటర్ స్ప్రే**

రోజ్ వాటర్‌ను స్ప్రే లాగా అప్లై చేయడం వల్ల ముఖంలోని మొటిమలు తొలగిపోతాయి. రోజ్ వాటర్ స్ప్రే చేయడానికి, ముందుగా రోజ్ వాటర్ మరియు చిన్న స్ప్రే బాటిల్ తీసుకోండి. ముందుగా రోజ్ వాటర్‌ను స్ప్రే బాటిల్‌లో వేయండి. ఇప్పుడు మీ ముఖాన్ని క్లెన్సర్‌తో శుభ్రం చేసి ఆరనివ్వండి. ఆ తర్వాత రోజ్ వాటర్ ను ముఖంపై చిలకరించాలి. కొంత సమయం తర్వాత టిష్యూ పేపర్‌తో మీ ముఖాన్ని శుభ్రం చేసుకోండి.

**రోజ్ వాటర్ మరియు ముల్తానీ మిట్టి**

రోజ్ వాటర్ మరియు ముల్తానీ మిట్టి ఫేస్ ప్యాక్ జిడ్డు చర్మం ఉన్నవారికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ముల్తానీ మిట్టి ముఖం నుండి అదనపు నూనెను గ్రహిస్తుంది మరియు చర్మాన్ని లోతుగా శుభ్రపరుస్తుంది. ఫేస్ ప్యాక్ చేయడానికి, ఒక టీస్పూన్ ముల్తానీ మిట్టి మరియు ఒక టీస్పూన్ రోజ్ వాటర్, ముల్తానీ మిట్టి మరియు రోజ్ వాటర్ బాగా కలపండి. మిశ్రమాన్ని తయారు చేసిన తర్వాత ముఖానికి అప్లై చేయాలి. పేస్ట్ ఆరిన తర్వాత ముఖానికి పట్టించాలి. వారానికి రెండుసార్లు ముఖానికి ప్యాక్ వేయండి.

**రోజ్ వాటర్ మరియు ఆపిల్ సైడర్ వెనిగర్**

యాపిల్ సైడర్ వెనిగర్‌లో యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఇది చర్మానికి మొటిమలకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. అరకప్పు రోజ్ వాటర్ మరియు 2 టీస్పూన్ల యాపిల్ సైడర్ వెనిగర్ తీసుకోండి. మీ ముఖాన్ని క్లెన్సర్‌తో కడుక్కోండి మరియు పొడిగా ఉంచండి. ఒక కప్పు ఆపిల్ సైడర్ వెనిగర్ మరియు రోజ్ వాటర్ కలపండి. ఈ మిశ్రమాన్ని కాటన్ సహాయంతో ముఖానికి పట్టించాలి. ముఖం ఆరిన తర్వాత మాయిశ్చరైజర్ రాసుకోవాలి

**రోజ్ వాటర్ మరియు చందనం**

చర్మపు చికాకును తగ్గించే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ చందనంలో ఉంటుంది. స్కిన్ స్టిక్ మురికిని బయటకు తీసి చర్మాన్ని శుభ్రపరుస్తుంది. 2 టీస్పూన్ చందనం పొడి మరియు ఒక టీస్పూన్ రోజ్ వాటర్. రోజ్ వాటర్ మరియు గంధపు పొడిని కలిపి పేస్ట్ చేయండి. ఇప్పుడు ఆ పేస్ట్‌ని ముఖానికి పట్టించాలి. పేస్ట్ ఆరిన తర్వాత ముఖం కడగాలి.

# మాంసాహారులా..? అయితే మీ ఆహారంలో మటన్ ఎక్కువగా చేర్చుకోండి ఎందుకంటే ఇందులో లాభాలు చాలా ఉన్నాయి!



మాంసాహార ఆహారాలలో మటన్ ఆరోగ్యకరమైనది. మరియు మటన్ కూడా అత్యంత ప్రజాదరణ పొందిన మాంసాహార ఆహారం. మటన్ తినడం వల్ల శరీరంలోని అనేక సమస్యలు నయమవుతాయి. ముఖ్యంగా కాన్సు సమస్యలు, అంగస్తంభన సమస్యలు ఉన్నవారు చికెన్ మానేసి మటన్ తినడం మంచిది.

దీనికి ప్రధాన కారణం మటన్‌లో విటమిన్ బి1, బి2, బి3, బి9, బి12, ఇ, కె, కోలిన్, ప్రొటీన్లు, మంచి కొవ్వులు, అమినో యాసిడ్లు, మాంగనీస్, కాల్షియం, ఐరన్, జింక్, కాపర్, ఫాస్పరస్, సెలీనియం వంటి మినరల్స్ ఉంటాయి. మరియు ఎలక్ట్రోలైట్స్ సోడియం, పొటాయం ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ మొదలైన వాటిలో కూడా సమృద్ధిగా ఉంటుంది.

మటన్‌లో ఇన్ని న్యూట్రీషియన్స్ ఉంటే.. తింటే ఎన్ని లాభాలు వస్తాయో ఒక్కసారి ఆలోచించండి. సరే, ఇప్పుడు మటన్ తినడం వల్ల ఎలాంటి లాభాలు కలుగుతాయో చూద్దాం.

**గుండె బలపడుతుంది:** మటన్ గుండెను బలపరుస్తుంది. మటన్‌లో సంతృప్త కొవ్వు తక్కువగా ఉంటుంది మరియు అసంతృప్త కొవ్వు ఎక్కువగా ఉంటుంది, ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

**కొలెస్ట్రాల్ స్థాయిలు:** మటన్‌లో అసంతృప్త కొవ్వులు పుష్కలంగా ఉంటాయి, ఇవి శరీరంలోని మంచి కొవ్వుల నాణ్యతను పెంచుతాయి మరియు చెడు కొవ్వులను తొలగిస్తాయి. కాబట్టి మటన్ తింటే శరీరంలో కొలెస్ట్రాల్ సమస్యను దూరం చేసుకోవచ్చు.

**బరువును తగ్గిస్తుంది:** త్వరగా బరువు తగ్గాలనుకునే వారు మటన్ తినడం చాలా మంచిది. ఎందుకంటే ఇందులోని ప్రొటీన్ ఆకలిని అరికట్టి, ఎక్కువసేపు ఆకలిగా అనిపించకుండా చేస్తుంది. మరియు ఇందులో కొవ్వు పదార్థాలు తక్కువగా ఉండటం వల్ల బరువు పెరగకుండా చేస్తుంది.

**గర్భిణీ స్త్రీలకు మంచిది:** గర్భధారణ సమయంలో మహిళలు రక్తహీనతకు గురవుతారు. కాబట్టి గర్భిణీలు మటన్ తింటే అందులోని ఐరన్ హిమోగ్లోబిన్ స్థాయిని పెంచి శరీరంలో రక్త ప్రసరణను పెంచుతుంది. ఇది ముఖ్యంగా గర్భాశయంలో సాధారణ రక్త ప్రసరణకు దారితీస్తుంది.

**క్యాన్సర్‌ను నివారిస్తుంది:** మీరు మటన్ తింటే, ఇందులో బి విటమిన్లు, సెలీనియం మరియు కోలిన్ ఉంటాయి, ఇవి శరీరాన్ని ఎలాంటి క్యాన్సర్ నుండి కాపాడతాయి.

**పురుషులను బలపరుస్తుంది:** మటన్‌లో టార్పెడో మరియు బైల్ వాటర్ ఉంటాయి. ఇవి పురుషుల వంధ్యత్వ సమస్యలను నయం చేస్తాయి. ఇక మగవారు మటన్ ఎక్కువగా తింటే శారీరక బలం కూడా పెరుగుతుంది.

**బహిష్టు నొప్పి:** మటన్ లో ఐరన్ పుష్కలంగా ఉండటం వల్ల శరీరంలో మంచి నాణ్యమైన రక్తాన్ని ప్రోత్సహిస్తుంది మరియు అంతర్గత గాయాలను నివారిస్తుంది. ముఖ్యంగా మహిళలు మటన్ ఎక్కువగా తింటే బహిష్టు సమయంలో తీవ్రమైన నొప్పి రాకుండా చూసుకోవచ్చు.

**మధుమేహాన్ని నయం చేస్తుంది:** క్రమం తప్పకుండా మటన్ తింటే అందులోని పోషకాలు మధుమేహాన్ని నివారిస్తాయి. ముఖ్యంగా మటన్ తినడం ద్వారా టైప్-2 మధుమేహాన్ని నివారించవచ్చు.

**జీవక్రియను పెంచుతుంది:** మటన్ లో ఉండే నియాసిన్ అనే విటమిన్ శరీరంలోని జీవక్రియను పెంచి శక్తిని మెరుగుపరుస్తుంది.

**రోగనిరోధక శక్తిని పెంచుతుంది:** మటన్‌లో ఉండే విటమిన్లు, మినరల్స్ మరియు ఇతర పదార్థాలు శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. ముఖ్యంగా వారానికి రెండు సార్లు మటన్ తింటే మీ శరీరంలో సానుకూల మార్పు కనిపిస్తుంది.

**మెదడుకు మంచిది :** విద్యార్థులకు చికెన్ కంటే ఎక్కువ మటన్ ఇస్తే మెదడు చురుకుదనం పెరిగి జ్ఞాపకశక్తి పెరుగుతుంది. ఫలితంగా పిల్లలు చదువులో రాణిస్తారు.

**ఒత్తిడిని దూరం చేస్తుంది :** మీరు చాలా ఒత్తిడిలో ఉన్నప్పుడు, మటన్ తినడం వల్ల ఒత్తిడి నుండి ఉపశమనం పొందవచ్చు మరియు మీరు మంచి అనుభూతి చెందుతారు.

# ధనియాలతో వర్షాకాలపు సమస్యలు దూరం



వంటలో చిటికెడు ధనియాల పొడి ఆహార పదార్థాల రుచిని పెంచుతుంది. కానీ ధనియాలు ఆహారాన్ని రుచికరమైనదిగా చేయడమే కాదు, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా కలిగి ఉంటుంది. రోజూ ఉదయాన్నే ఖాళీ కడుపుతో ధనియాలు నానబెట్టిన నీటిని తాగితే అనేక రోగాలు దూరమవుతాయని, త్వరగా బరువు తగ్గుతారని వైద్యులు చెబుతున్నారు.

ధనియాల గింజలు పోషకాలతో నిండి ఉంటాయి. ఇందులో కాల్షియం, ఐరన్, విటమిన్లు కె, సి, ఎ, ఫైబర్ మరియు యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ధనియాలలోని ఈ లక్షణాలన్నీ జీవక్రియ మరియు రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి.

ధనియాలు నానబెట్టిన నీటిని రోజూ తీసుకోవడం వల్ల కొవ్వు తగ్గుతుంది, జీర్ణక్రియ మెరుగుపడుతుంది మరియు మూత్ర పిండాల వ్యాధిని కూడా నయం చేస్తుంది. అంతే కాకుండా ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ కంటెంట్ ఆర్థరైటిస్ సమస్య నుంచి కూడా ఉపశమనం కలిగిస్తుంది.

ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో ధనియాల నీరు తాగడం వల్ల శరీరంలోని టాక్సిన్స్ తొలగిపోతాయి. మీరు ఈ పానీయంలో నిమ్మరసం మరియు తేనెను కూడా కలపవచ్చు. ఇది కొవ్వును తొలగించడంలో సహాయపడుతుంది.

**అలర్జీలను తగ్గిస్తుంది:** ధనియాల నీటిలో యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఫంగల్ మరియు యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు ఉన్నాయి. అదనంగా, ఈ పానీయం ఖనిజాలతో నిండి ఉంది. రోజూ ఖాళీ కడుపుతో ఈ నీటిని తాగడం వల్ల చర్మం యొక్క స్థితిస్థాపకత పెరుగుతుంది. మొటిమలు మరియు వివిధ చర్మ సమస్యలు తొలగిపోతాయి. అంతే కాకుండా, ఈ డ్రింక్‌లో ఉండే యాంటీ ఫంగల్ లక్షణాలు శరీరం నుండి టాక్సిన్స్ మరియు అలర్జీలను తొలగించడంలో సహాయపడతాయి.

**శరీరాన్ని హైడ్రేట్ చేస్తుంది:** ధనియాలు కలిపిన నీరు శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుతుంది మరియు శరీరంలో ఎలక్ట్రోలైట్ బ్యాలెన్స్‌ను నిర్వహించడానికి సహాయపడుతుంది.


**జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది:** ఖాళీ కడుపుతో ధనియాల నీరు తాగడం వల్ల టాక్సిన్స్ తొలగిపోయి అపానవాయువు, గ్యాస్ట్రిటిస్ తగ్గుతాయి. అలాగే ఈ పానీయం జీవక్రియ రేటును మెరుగుపరుస్తుంది, ఇది బరువు తగ్గడంలో సహాయపడుతుంది.

**గుండెకు మేలు చేస్తుంది:** ధనియాల విత్తనాలు రక్తపోటు మరియు చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. మరియు మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుంది. ఫలితంగా గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

జుట్టు కూడా బాగా పెరుగుతుంది. ధనియాల నీటిలో ఉండే కె, సి మరియు ఎ విటమిన్లు జుట్టు కుదుళ్లను బలోపేతం చేస్తాయి మరియు జుట్టు చిట్లడం, చివర్లు చీలిపోవడాన్ని తగ్గిస్తాయి.

**ధనియాలు నీళ్ళు తయారుచేసే విధానం :** 1 టేబుల్ స్పూన్ ధనియాల గింజలను 1 గ్లాసు నీటిలో రాత్రంతా నానబెట్టండి. ఉదయం ఈ మిశ్రమాన్ని మరిగించి వడకట్టాలి. అందులో నిమ్మరసం, తేనె కలిపి తాగాలి.

# మధుమేహాన్ని రివర్స్ చేయండి




మీరు డయాబెటిస్‌తో ఉన్నారా? రివర్స్ డయాబెటిస్ గురించి విన్నారా? మధుమేహాన్ని పూర్తిగా నయం చేయలేమని చెప్పడం పూర్తి నిజం కాదు. మీరు రివర్స్ డయాబెటిస్‌ను స్వీకరించినట్లయితే డయాబెటిస్ లేని జీవితాన్ని గడపడం పెద్ద విషయం కాదు. మధుమేహాన్ని ఎలా తిప్పికొట్టాలి?

**మధుమేహం యొక్క లక్షణాలు:** విపరీతమైన దాహం, తరచుగా మూత్ర విసర్జన, విపరీతమైన ఆకలి, మైకము, మసకదృష్టి, కాళ్లలో తిమ్మిరి, ఆకస్మికంగా బరువు తగ్గడం.

**రివర్స్ డయాబెటిస్ అంటే ఏమిటి?** మధుమేహం ఉన్నవారు జీవనశైలి ద్వారా మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవడం ద్వారా మధుమేహం లేని జీవితాన్ని గడపవచ్చు. మధుమేహాన్ని ఎవరు రివర్స్ చేయగలరో చూద్దాం:

మధుమేహం ప్రారంభమై 5 సంవత్సరాల లోపు ఉండాలి. మధుమేహం నిర్ధారణ అయినప్పుడు, HbA1c 9 కంటే తక్కువగా ఉండాలి. BMI -23 kg/sq. m. ఇంకా ఎక్కువ ఉండాలి. 60 ఏళ్లలోపు ఉండాలి. మధుమేహాన్ని తిప్పికొట్టే ప్రయత్నం చేయాలనే సంకల్పం ఉండాలి.

మధుమేహాన్ని రివర్స్ చేయడానికి ముందు షుగర్ లెవల్స్ ఎందుకు పెరుగుతుందో తెలుసుకోవాలి.

మన శరీరంలో రక్తంలో చక్కెరను పెంచడంలో మనం తీసుకునే ఆహారం ముఖ్యపాత్ర పోషిస్తుంది. అయితే మీ రక్తంలో చక్కెర స్థాయిలను ఏయే ఆహారాలు పెంచుతాయనేది తెలుసుకోవడం వల్ల మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవచ్చు.

**ప్రజల సలహాలతో బాధపడకండి :** మీకు డయాబెటిస్ ఉందని చెబితే, అందరూ మీకు డాక్టర్ లాగా సలహా ఇస్తారు. మధుమేహం పూర్తిగా నయం కాదు. కానీ రివర్స్ డయాబెటీస్ ద్వారా డయాబెటిస్ రిస్క్ లేకుండా జీవితాన్ని గడపవచ్చని శాస్త్రీయంగా నిరూపించబడింది. డయాబెటిస్‌ను రివర్స్ చేయడానికి మీరు ఏమి చేయాలో చూద్దాం

**ఆరోగ్యకరమైన ఆహారాన్ని అనుసరించండి:** మధుమేహ వ్యాధిగ్రస్తులు తమ కేలరీల తీసుకోవడం తగ్గించాలి, ముఖ్యంగా కార్బోహైడ్రేట్ల నుండి కేలరీలు. మీరు తిన్న ప్రతిసారీ 200 గ్రాముల కంటే ఎక్కువ కేలరీలు తీసుకోవద్దు. మీ ఆహారంలో ఫైబర్ ఫుడ్స్, సోయా, బీన్స్, లీన్ మీట్, చికెన్ వీటిని ఉపయోగించుకోవచ్చు.

**రోజూ వ్యాయామం చేయండి :** రోజూ 30 నిమిషాల వ్యాయామం చేయాలి. శారీరక శ్రమ తక్కువగా ఉంటే మధుమేహం సమస్య పెరుగుతుంది. కాబట్టి బరువు తగ్గడానికి వీలైనంత ఎక్కువ వ్యాయామం చేయండి మరియు నడవండి.

మీరు బరువు తగ్గినట్లయితే, మీరు డయాబెటిస్ ప్రమాదాన్ని సగానికి తగ్గించవచ్చు. మీ ఆహారం మరియు వ్యాయామం మీరు బరువు కోల్పోవడం మరియు మధుమేహాన్ని రివర్స్ చేయడంలో సహాయపడతాయి.

# సుగంధ ద్రవ్యాల రాణి, ఆరోగ్యానికి తొలగిస్తుంది హాని

మధుమేహం, ఊబకాయం, అధిక బరువు సమస్యతో బాధ పడుతున్నారు. దీనంతటికీ కారణం సరికాని జీవనశైలి, జంక్ ఫుడ్స్ వంటివి తినడం. ఇక చాలా మంది ఆహారపు అలవాట్లు, ఇతర కారణాల కారణంగా క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల బారిన పడుతున్నారు. అయితే, ఈ సమస్యల నుంచి బయట పడాలంటే తప్పనిసరిగా జీవనశైలిలో మార్పులు చేసుకోవాలి. లేదంటే సమస్యలు మరింత పెరిగే ప్రమాదం ఉంది. ఇక రక్తపోటు, ఊబకాయం, అధిక బరువు సహా ఇతర అనారోగ్య సమస్యలు మనం నిత్యం వంటల్లో వినియోగించే పదార్థాలతో వస్తాయి.

ప్రస్తుత కాలంలో చాలా మంది అధిక రక్తపోటు, మధుమేహం, ఊబకాయం, అధిక బరువు సమస్యతో బాధపడుతున్నారు. దీనంతటికీ కారణం సరికాని జీవనశైలి, జంక్ ఫుడ్స్ వంటివి తినడం. ఇక చాలా మంది ఆహారపు అలవాట్లు, ఇతర కారణాల కారణంగా క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల బారిన పడుతున్నారు. అయితే, ఈ సమస్యల నుంచి బయటపడాలంటే తప్పనిసరిగా జీవనశైలిలో మార్పులు చేసుకోవాలి. లేదంటే సమస్యలు మరింత పెరిగే ప్రమాదం ఉంది. ఇక రక్తపోటు, ఊబకాయం, అధిక బరువు సహా ఇతర అనారోగ్య సమస్యలు మనం నిత్యం వంటల్లో వినియోగించే పదార్థాలతో తగ్గించుకోవచ్చని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. మరి ఆ వంటింటి పదార్థం ఏంటి? ఎలాంటి సమస్యలు తగ్గుతాయి? పూర్తి వివరాలను ఇప్పుడు మనం తెలుసుకుందాం

**ఏలకులు..**

భారతీయులు తమ వంటకాల్లో యాలకులు లేకుండా వంటలు చేయడం చాలా అరుదు. ఈ ఏలకులు సుగంధ ద్రవ్యాల్లో కీలకమైనది. సుగంధ ద్రవ్యాల రాణి అని ఏలకులను పిలుస్తారు. ఈ ఏలకులు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అనేక ఆరోగ్య సమస్యలను నివారించడంలో అద్భుతంగా సహకరిస్తాయి. మరి ఏలకుల వలన ఎలాంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుందో ఇప్పుడు మనం తెలుసుకుందాం..

**1. హైపర్ టెన్షన్ కంట్రోల్**

హైపర్ టెన్షన్ అంటే అధిక రక్తపోటును నియంత్రించడంలో పచ్చి ఏలకులు ప్రయోజనకరంగా పరిగణిస్తారు. ఒక పరిశోధన ప్రకారం, 20 మంది హై బీపీ రోగులకు రోజూ ఏలకుల పొడిని తినిపించడం ద్వారా బీపీ సాధారణ స్థాయికి చేరినట్లు గుర్తించారు. ఎన్ఎస్‌బీఐ అధ్యయన నివేదికలో ఈ విషయాన్ని పేర్కొన్నారు.

**2. పొట్ట కొవ్వును తగ్గించండి**

పచ్చి ఏలకులను తినడం ద్వారా త్వరగా బరువు తగ్గుతారు. వీటిని తినడం ద్వారా జీవక్రియ మెరుగవుతుంది. కొవ్వును తగ్గిస్తుంది. దీనిని రోజూ తినడం ద్వారా కొవ్వు త్వరగా కరిగిపోతుంది. తద్వారా బరువు తగ్గుతారు.



**3. డయాబెటిస్ నియంత్రణలో**

ఏలకులను తీసుకోవడం వల్ల అధిక రక్తపోటు, షుగర్ నుండి ఉపశమనం పొందవచ్చు. అనేక పరిశోధనలలో, ఏలకులు రక్తంలో చక్కెరను నియంత్రించడంలో, మధుమేహాన్ని కంట్రోల్ చేయడంలో ప్రభావవంతంగా పరిగణించబడ్డాయి.

**4. ఆకలిని పెంచుతాయి**

టెక్సాస్ A&M అగ్రిలైఫ్ అధ్యయనంలో ఏలకులు ఆకలిని పెంచడంలో చాలా ప్రభావవంతంగా పనిచేస్తాయని పేర్కొన్నారు. ఏలకులు తినడం వల్ల జీర్ణశక్తి మెరుగు పడుతుందని, ఆకలి పెరుగుతుందని అధ్యయనంలో తేలింది.

**5. కాలేయం ఆరోగ్యంగా ఉంటుంది**

ఏలకుల వినియోగం కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్, కాలేయ ఎంజైమ్‌లను తగ్గిస్తుంది. ఇది కాలేయం ఆరోగ్యంపై మంచి ప్రభావం చూపుతుంది. కాలేయంపై కొవ్వు పేరుకుపోకుండా కాపాడుతుంది. సిర్రోసిస్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

**6. క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది**

ఏలకుల్లో క్యాన్సర్‌ను నిరోధించే గుణాలు కూడా ఉన్నాయని కొన్ని అధ్యయనాల్లో తేలింది. కణితి కణాలను నాశనం చేసే శక్తి ఏలకులకు ఉందని పరిశోధకులు కనుగొన్నారు. అందుకే ఏలకులు తినడం ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది.

**7. ఓరల్ హెల్త్ బెనిఫిట్స్**

నోటి దుర్వాసన, చిగుళ్ల నొప్పి, దంతాల నొప్పి వంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నవారు ఏలకులను తినడం ద్వారా ఉపశమనం పొందవచ్చు అని ఆరోగ్య నిపుణులు చెబుతున్నాయి. దీని వల్ల నోటి ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయని చెబుతున్నారు.

# హిమాచల్, ఉత్తరాఖండ్‌లలో కుంభవృష్టి
## 66 మంది మృతి



ఉత్తరాదిలో వర్షాలు, వరదలు మరోసారి ముంచెత్తుతున్నాయి. వీటికి తోడు కొండచరియలు విరిగిపడటంతో హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో 66 మంది మరణించారు. వందలాది మంది గాయపడ్డారు. వారిని రక్షించడానికి, శిథిలాల నుంచి మృతదేహాలను బయటకు తీయడానికి సహాయ చర్యలు కొనసాగుతున్నాయి. వర్షాల కారణంగా హిమాచల్ ప్రదేశ్‌లో అత్యధిక మరణాలు సంభవించాయని, ఈ నెల 13న భారీ వర్షాలు ప్రారంభమైనప్పటి నుంచి 60 మంది మరణించారని ఆ రాష్ట్ర సీఎం సుఖ్వీందర్ సింగ్ సుఖు తెలిపారు. రాబోయే రెండు రోజుల్లో హిమాచల్ ప్రదేశ్‌లో, మరో నాలుగు రోజుల్లో ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం అంచనా వేసింది. దాంతో, ప్రజలంతా బిక్కుబిక్కుమంటున్నారు.

కాగా సిమ్లా, జోషిమఠ్ లో ఇళ్లు నేలకూలి అధిక ప్రాణనష్టం జరుగుతోంది. మంగళవారం కొండచరియలు విరిగిపడిన ఘటనలో శిథిలాల నుంచి మూడు మృతదేహాలను రెస్క్యూ సిబ్బంది వెలికితీశారు. సిమ్లాలో కూలిన శివాలయం శిథిలాల నుంచి ఒక మృతదేహాన్ని బయటకు తీశారు. నగరంలో కొండచరియలు విరిగిపడటంతో తాజాగా మరో ఇద్దరు మరణించారని అధికారులు తెలిపారు. ప్రతికూల వాతావరణం కారణంగా రాష్ట్రంలోని అన్ని పాఠశాలలు, కళాశాలలకు విద్యాశాఖ ఈ రోజు సెలవు ప్రకటించింది. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, ఆర్మీతో పాటు పోలీసులు ఈ ఉదయం 6 గంటలకు సమ్మర్ హిల్ వద్ద రెస్క్యూ ఆపరేషన్‌లను తిరిగి ప్రారంభించాయని సిమ్లా డిప్యూటీ కమిషనర్ ఆదిత్య నేగి తెలిపారు.

# మిసెస్ శ్రావణలక్ష్మి సక్సెస్ మీట్





**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మిసెస్ శ్రావణ లక్ష్మి -2023 విజేతగా నిలవడం ఎంతో ఆనందంగా ఉందని ఎన్ స్వర్ణలత అన్నారు. మంగళవారం ఆమె స్వగృహంలో నిర్వహించిన సక్సెస్ మీట్‌లో పలువురు బంధుమిత్రులు, సన్నిహితులు పాల్గొని స్వర్ణలతను అభినందనలతో ముంచెత్తారు. తల్లిగా, కోడలిగా, భార్యగా బాధ్యతలు నిర్వర్తిస్తూ తమకు తలలో నాలుకలా వ్యవహరిస్తున్న స్వర్ణలత తమ ఇంటి మహాలక్ష్మి అని ఆమె కుటుంబసభ్యులు పొగడ్తలతో కొనియాడారు. ఈ సందర్భంగా క్వీన్స్ ఈవెంట్స్ నిర్వాహకురాలు ఉషారాణి అందచేసిన ప్రైజ్ మనీని గిరిజన ప్రాంతాల్లో విద్యార్థుల సహాయార్థం అందచేసి తన దాతృత్వం చాటుకున్నారు స్వర్ణలత. అనంతరం ఆమె మాట్లాడుతూ హిందూ సంప్రదాయాల ను అమితంగా గౌరవించే తాను సంస్కృతీ సంప్రదాయాలను నేటి యువతకు తెలియ చేసేందుకు కృషిచేస్తానన్నారు. త్వరలో ట్రస్ట్ ఏర్పాటుచేసి నిరుపేదలకు అండగా నిలిచే ఆలోచన ఉన్నట్లు ఆమె తెలిపారు.

# పెట్రోల్ బంక్‌లో భారీ పేలుడు- 35 మంది దుర్మరణం



**మాస్కో:** నెలల తరబడి ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని కొనసాగిస్తోన్న రష్యాలో విషాదకర ఘటన చోటు చేసుకుంది. ఓ పెట్రోల్/గ్యాస్ స్టేషన్‌లో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 30 మందికి పైగా దుర్మరణం పాలయ్యారు. మరో వంద మందికి పైగా గాయపడ్డారు. గాయపడ్డ వారిని సమీప ఆసుపత్రికి తరలించారు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉండటం వల్ల మృతుల సంఖ్య పెరగొచ్చని చెబుతున్నారు.

దగేస్తానీ ప్రావిన్స్ రాజధాని మఖచ్‌ఖలా సిటీలో ఈ ప్రమాదం సంభవించింది. క్యాస్పియన్ సముద్ర తీరంలో ఉంటుందీ నగరం. రష్యా కాలమానం ప్రకారం రాత్రి 9:40 నిమిషాలకు జాతీయ రహదారిపై ఉన్న ఓ ఆటోమొబైల్ రిపేర్ షాప్‌లో తొలుత మంటలు చెలరేగాయి. అగ్నికీలలు ఎగిసిపడ్డాయి. దానికి ఆనుకునే ఉన్న పెట్రోల్/గ్యాస్ స్టేషన్‌కు శరవేగంగా వ్యాపించాయి.

మంటలను ఆర్పివేయడానికి ప్రయత్నించే లోపే పెట్రోల్ స్టేషన్‌ను చుట్టుముట్టాయి. దీనితో ఒక్కసారిగా పేలిపోయింది ఆ పెట్రోల్ బంక్. కిలోమీటర్ దూరం వరకు పేలుడు శబ్దం వినిపించిందంటే దాని తీవ్రత ఏ స్థాయిలో ఉందో అర్థ చేసుకోవచ్చు. మంటలు ఎగిసిపడ్డాయి. పెట్రోల్, గ్యాస్ ఎగజిమ్మింది. దీనికి మంటలు తోడు కావడంతో ప్రమాదం తీవ్రత రెట్టింపయింది.

ఈ ఘటనలో 35 మంది అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. వారి శరీరాలు పూర్తిగా దగ్ధం అయ్యాయి. పెట్రోల్ బంక్ శకలాలు గాల్లోకి ఎగిరిపడ్డాయి. ఈ పేలుడులో 100 మందికి పైగా గాయపడ్డారు. వారిలో 13 మంది పిల్లలు ఉన్నారు. బాధితుల హాహాకారాలు, పేలుడు శబ్దాలతో సంఘటన స్థలం భీతావహంగా మారింది.

సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టారు. పేలుడుకు గల కారణాలపై అన్వేషణ సాగిస్తున్నట్లు దగెస్తానీ గవర్నర్ సెర్గెయ్ మెలికోవ్ తెలిపారు. దీనిపై దర్యాప్తునకు ఆదేశించినట్లు చెప్పారు.

ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి మెరుగైన చికిత్స కోసం ఎయిర్ అంబులెన్స్‌లను పంపించినట్లు అత్యవసర పరిస్థితుల నిర్వహణ మంత్రిత్వ శాఖ తెలిపింది. మృతుల సంఖ్యను తగ్గించడానికి ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొంది. పేలుడు జరగడానికి గల కారణాలపై సమగ్ర నివేదికను అందించాలని దగెస్తానీ అధికార యంత్రాంగాన్ని ఆదేశించినట్లు వివరించింది.

# ఘనంగా సర్దార్ గౌతు లచ్చన్న 114 జయంతి వేడుకలు



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** సర్దార్ గౌతు లచ్చన్న 114వ జయంతి వేడుకలు 72వ వార్డులో యాత, శెట్టిబలిజ, గౌడ, ఈడిగ, శ్రీశైన సంక్షేమ సంఘం అధ్యక్షులు అండి బోయిన అప్పారావు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, హైకోర్టు న్యాయవాది ఏపీ స్టేట్ యాత కార్పొరేషన్ డైరెక్టర్ అండిబోయిన లక్ష్మీ పాల్గొని సర్దార్ గౌతులచ్చన్న చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం పేదలకు చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ముఖ్య అతిథి ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ సర్దార్ గౌతు లచ్చన్న స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని స్వతంత్రం కోసం పోరాడేనటువంటి వ్యక్తి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి.

గాంధీ పిలుపు మేరకు ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని బారువా గ్రామంలో సముద్రంలో ఉప్పును పండించి ఆ వచ్చిన డబ్బులతో ఉప్పు సత్యాగ్రహానికి సహాయ సహకారాలు అందించినటువంటి వ్యక్తి. సర్దార్ బిరుదు పొందిన వారు. అంటరానితనం నిర్మూలన కోసం పాటుపడిన వ్యక్తి. హరిజనుల కోసం రైతుల కోసం ఎన్నో పోరాటాలు చేసిన వ్యక్తి. ఆనాటి రాజకీయాల్లో మద్యపాన నిషేధం కోసం అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి ఆనాటి ప్రభుత్వాన్ని పడగొట్టినటువంటి ధీరులు స్వతంత్రానికి ముందు స్వతంత్రం అనంతరం కూడా తన ప్రతిభను చాటుకున్న మహోన్నతుడు. విదేశీ వస్త్ర బహిష్కరణలో రైతు కిసాన్ వంటి వాటిలో పాల్గొని జైలుకు వెళ్ళొచ్చినటు వంటి వీరులు. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న గౌతు లచ్చన్నని చాలా ప్రమాదకరమైన వ్యక్తిగా గుర్తించి ఆయన్ని పట్టించిన వారికి పదివేల రూపాయలు బహుకరిస్తానని ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం ప్రకటించినట్లు గుర్తు చేశారు. ఇలాంటి ఎన్నో ఉద్యమాలను చేసి బడుగు బలహీన వర్గాల కోసం పాటుపడినటువంటి మహోన్నతమైన వ్యక్తి సర్దార్ గౌతు లచ్చన్న. ఇలాంటి మహోన్నతమైన వ్యక్తుల యొక్క జయంతి వేడుకలను అందరూ జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పితాని శంకరరావు, పూడి రమణ, వెంపాడ అప్పారావు, వానపల్లి పైడిరాజు, చప్పిడి నాగరాజు, గెద్దాడ అప్పలరాజు, నెల్లి వెంకటరమణ, ఉండవల్లి శ్రీనివాసరావు, గొందేసి కుంచయ్య రెడ్డి, ఓడి బోయిన శంకర్, బత్తిన రాము, నీలాపు అప్పారావు, ఓడి బోయిన అలేఖ్య మరియు సంఘ నాయకులు, ఇతరులు పాల్గొన్నారు.

# 21వ వార్డులో ఘనంగా జెండా పండగ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఎందరో మహానుభావుల త్యాగఫలమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్రమని బీజేపీ సీనియర్ నాయకులు మురళి మోహన్ రాజు, కే సత్యనారాయణ అన్నారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జీవీఎంసీ 21 వ వార్డు వాల్తేరు మండలం బీజేపీ నాయకురాలు టి. భారతి ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిధులుగా మురళి మోహన్ రాజు, కే సత్యనారాయణ లు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం జాతీయ జెండా ఎగురవేసి జెండావందనం సమర్పించారు. అనంతరం హరిహర బాల రెల్లి యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేసి అభినందించారు. ఈ వేడుకల్లో భరత్, నీలేష్, జగదీష్, ఖాన్, సూరిబాబు, అశోక్, ధర్మరాజు అధిక సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

# త్వరలో బిగ్ సెలబ్రేషన్స్... చివరికక్ష్యలోకి చంద్రయాన్-3!



చంద్రయాన్-3 ప్రయోగంలో కీలక ఘట్టానికి సమయం ఆసన్నమైంది. జాబిల్లిపై పరిశోధనలకు రోదసిలోకి వెళ్లిన భారత వ్యోమనౌక చంద్రయాన్-3 లక్ష్యం దిశగా విజయవంతంగా దూసుకెళ్తోంది. చంద్రుడి ఉపరితలంపై దిగే చరిత్రాత్మక ఘట్టానికి ఇది మరింత చేరువైంది. ఈ క్రమంలో తాజాగా జాబిల్లి చివరి కక్ష్యలోకి ప్రవేశించింది. నిన్నటి వరకు చంద్రుడికి 177 కిలో మీటర్ల దూరంలో ఉన్న చంద్రయాన్ -3 బుధవారం చంద్రుడికి 100 కిలోమీటర్ల దూరానికి వెళ్లింది. ఇక జాబిల్లిపై అడుగే తరువాయి అని అంటున్నారు. ఈ క్రమంలో ఆగస్ట్ 23 సాయంత్రం ల్యాండర్ చంద్రుడిపై ల్యాండ్ కానుంది.

చంద్రయాన్-3 కక్ష్య తగ్గింపు విన్యాసాన్ని నేడు మరోసారి విజయవంతంగా నిర్వహించినట్లు ఇస్రో ప్రకటించింది. జాబిల్లి చుట్టూ చక్కర్లు కొట్టేందుకు ఇదే చివరి కక్ష్య కావడం గమనార్హం. తాజా విన్యాసంతో వ్యోమనౌక కక్ష్యను 153 కి.మీ. x 163 కి.మీ. లకు తగ్గించినట్లు ఇస్రో వెల్లడించింది.

దీనికి సంబంధించి ఇప్పటివరకు ఇస్రో చేపట్టిన దశలన్నీ విజయవంతంగా పూర్తయ్యాయి. ఇక ప్రి ఫైనల్ గా ఆగస్టు 17న వ్యోమనౌకలోకి ప్రొపల్షన్ మాడ్యూల్ నుంచి ల్యాండింగ్ మాడ్యూల్ విడిపోయే ప్రక్రియను చేపడతారు. దీంతో ల్యాండింగ్ మాడ్యూల్ విడిపోయి సొంతంగా జాబిల్లిని చుట్టేస్తుంది.

ఈ సమయంలో అంతా సజావుగా సాగితే ఈ నెల 23న సాయంత్రం 5.47 గంటలకు ల్యాండర్ చంద్రుడిపై అడుగుపెట్టనుందని ఇస్రో వెల్లడించింది. ఈ శుభ గడియ కోసం కోట్ల మంది భారతీయులతో పాటు ప్రపంచం కూడా ఆసక్తిగా ఎదురుచూస్తోంది.

కాగా చంద్రయాన్-3ని జులై 14న ఎల్.వీ.ఎం.3-ఎం4 రాకెట్ ద్వారా విజయవంతంగా భూకక్ష్యలో ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. మరుసటిరోజు తొలిసారి దీని కక్ష్యను పెంచారు. ఇలా 18 రోజుల వ్యవధిలో దశలవారీగా అయిదుసార్లు కక్ష్యను పెంచారు. అయిదో భూకక్ష్య పూర్తయిన అనంతరం ఆగస్టు 5న విజయవంతంగా చంద్రుడి కక్ష్యలోకి చేర్చారు.

# గ్రేస్ ఆఫ్ గాడ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పండ్ల మొక్కలు పంపిణీ



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం తానం గ్రామంలో గ్రేస్ ఆఫ్ గాడ్ ట్రస్ట్ చైర్మన్ పి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో లక్ష కొబ్బరి, జామ మొక్కల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జీ.ఎం.శ్రీధర్ మరియు జడ్పిటిసి పైలా సన్యాసి రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోషల్ కార్యక్రమం చేయడానికి ఎంతో కృషి పట్టుదలతో పనిచేయాలని, ఎంతో ఓర్పుతో సేవా కార్యక్రమాలను చేసిన ట్రస్ట్ చైర్మన్ టి విజయ్ కుమార్ ను అభినందించారు. అలాగే రానున్న కాలంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ట్రస్ట్ చైర్మన్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షించాలనే ఉద్దేశ్యముతో లక్ష మొక్కలు నాటాలని సంకల్పించామని మొదటి విడతగా 10వేల మొక్కలు సబ్బవరంలో మరియు తానం గ్రామంలో పంపిణీ చేసామని అన్నారు. ఈ ట్రస్ట్ ద్వారా 18 ప్రాంతాలలో 20 సంవత్సరాలుగా ఈ సేవలు అందిస్తూ వస్తున్నామని దీనినీ మరింత బలోపేతం చేయాలని కొంతమంది డైరెక్టర్లను నియమించి సర్వే చేస్తున్నట్లు తెలిపారు.

# పిటిజీల సమస్యల పరిష్కారానికై ఈనెల 18న చలో పాడేరు



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** పాడేరు ఐటీడీఏ పరిధిలో నివసిస్తున్న పీవీటీజీల సమస్యలు పరిష్కారానికై చలో పాడేరు కార్యక్రమం విజయవంతం చేయాలని అరకు వేలి మండలం గొందివలస గ్రామంలో జరిగిన సమావేశంలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి బాలదేవ్ పిలుపునిచ్చారు.

పాడేరు ఏజెన్సీ పరిధిలో కోదు పరేంగిపోర్జ గదభ పోర్జ తెగలైన పివిటిజీలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాలాడుతున్నారని జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం పీవీటిజిలా జీవన ఆధారమైన అంత్యోదయ కార్డు రద్దు చేశారని పివిటిజి గ్రామాల అభివృద్ధికై ఖర్చు చేయాల్సిన సీసీడీపీ నిధులు దారిమల్లిస్తున్నారని సిసిడిపి నిధుల ద్వారా పివిటిజ గ్రామాల్లో సిసి రోడ్లు డ్రైనేజీలు కల్వర్టులు అంగన్వాడి భవనాలు పాఠశాల భవనాలు సామాజిక భవనాలు నిర్మాణం చేయాల్సి ఉన్నప్పటికీ 2019 నుండి నేటివరకు ఐటీడీఏ పరిధిలో సిసిడిపి నిధుల ద్వారా ఒక్క పని కూడా చేయకపోవడం పీవీపీజీలకు అన్యాయం చేయడమేనని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చినప్పటి నుండి ఒక్క అంత్యోదయ కార్డు కూడా మంజూరు చెయ్యకపోవడం అత్యంత దుర్మార్గమని వారికి ఇవ్వాల్సిన వ్యక్తిగత ట్రైకర్ రుణాలు టిఎఫ్సి నిధులు ద్వారా మేకలు గొర్రెలు, పశువులు వ్యవసాయ యంత్రాలు వాణిజ్య పంటల కాఫీ మిరియాలు పసుపు పిప్పళ్ళు శుద్ధియంత్రాలు 90% సబ్సిడీలకే ఇవ్వాల్సి ఉన్నప్పటికీ ఇవ్వడంలేదని పీవీపీజీ గ్రామాలకు రోడ్లు వంతెనలు లేకపోవడంతో డోలిమోతలతో అనేకమంది పివిటిజీలు గర్భిణీ స్త్రీలు ప్రాణం కోల్పోతున్నారని తక్షణమేరోడ్లు వంతెనలు నిర్మాణం చేయాలని ఇటీవలే కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 15 వేల కోట్ల పీవీటిజిలా బడ్జెట్ నిధులు పాడేరు ఐటీడీఏ పరిధిలో పీవీపీజిల గ్రామాల అభివృద్ధికై విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18 చలో పాడేరు కార్యక్రమంలో పివిటిజీలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ప్రకాష్ రాజు సాంబమూర్తి రాజు మల్లన్న లత శ్రీ తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద సంస్థ ట్యూషన్ విద్యార్థులకు రెయిన్ కోట్లు పంపిణీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ నందు గల ఉచిత ట్యూషన్ సెంటర్లో లో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు ప్రముఖ సంఘ సేవకులు, చల్మాజి ఇన్ఫ్రా అధ్యక్షులు మట్టపల్లి హనుమంత రావు పుట్టినరోజు సందర్భంగా 45 రెయిన్ కోట్లను విద్యార్థులకు అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో హనుమంతరావు పాల్గొన్నారు. గతంలో కూడా చాలా సార్లు ట్యూషన్ విద్యార్థులకు సమ్మర్ క్యాంపులకు, ఆయన పుట్టిన రోజు నాడు అనేక బహుమానాలను అందజేశారు. హనుమంత రావు వివేకనంద అనాధ ఆశ్రమమునకు ప్రతి నెల నాలుగు బస్తాల బియ్యాన్ని కూడా అందజేస్తున్నారు. ఈ సందర్భంగా హనుమంత రావు మాట్లాడుతూ విద్యార్థుల వికాసానికి సంస్థ వారు చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమని, సంస్థ వారు చేస్తున్న కార్యక్రమాలు చాలా గొప్పవని, వీటికి తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్యూషన్ విద్యార్థులు, సంస్థ అధ్యక్షులు అప్పారావు గారు, సంస్థ సభ్యులు సి.హెచ్. పైడ్రాజు, భానోజీ రావు, అప్పలకొండ మరియు సంస్థ మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక మార్గంలో మూఢనమ్మకాలకు చోటివ్వరాదు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆధ్యాత్మిక మార్గంలో మూఢనమ్మకాలకు చోటివ్వరాదని, అది అజ్ఞానానికి హేతువుగా మారుతుందని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త,ఉత్తర కాశీ నివాసి విభుచైతన్య ప్రవచించారు. పురుషోత్తపురంలోని కంఫర్ట్ ఆధ్యాత్మిక వేదిక మీద" భాగవత సత్తా సప్తాహ ప్రవచనం" ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యమార్గం విశిష్టమైనదని, దానివల్ల దుఃఖం ఉపశమిస్తుందని, అర్థం లేని ఆలోచనలు జీవితాన్ని వ్యర్థం చేస్తాయన్నారు."శ్రేయోహి జ్ఞాన మభ్యాసః".. ఒక పనిలో నిమగ్నమైతే సదా ఆ మూలాలలోకి అన్వేషణ గావిస్తూ ఉద్యమించడం శ్రేష్టమన్నారు. కర్మ ఫలాన్ని భగవదర్పితం చేయడం ఉత్తమోత్తమైనదని, త్యాగం వల్ల శాంతి ఒనగూడుతుందన్నారు. భగవద్గీతలో కృష్ణ భగవానుడు సూచించిన మార్గమిదేనని తెలిపారు. నేటి యువత పెద్దల ఆలోచనలను ప్రశ్నిస్తూ .....తమదైన ప్రత్యేక మార్గంలో గమనం సాగిస్తూ వికృత చేష్టలకు పాల్పడడం అధోగతికి దారితీస్తుందన్నారు. భయపడుతూ... మంచిగా ఉండే కంటే...ఆధ్యాత్మిక దృష్టితో రాణిస్తూ మెలగడం మేలన్నారు. జీవనాధారమైన జలం వల్ల పంటలు పండుతాయని... అందుమూలంగా నాగరికత ఉద్భవిస్తుందని... సత్సంగం, శాస్త్ర అధ్యయనం,దేవాలయాల ఉనికి మూలంగా ప్రజా శ్రేయస్సు వెల్లివిరుస్తుందని శ్రీ విభూ చైతన్య ప్రవచించారు.

అనంతరం వరిష్టులు కోరాడ వరదరాజులు ప్రవచనకర్తకు ఉత్తరియంతో సత్కరించారు. కంఫర్ట్ హోమ్స్ ఆలయ కమిటీ అధ్యక్షులు కే రవీంద్ర మాట్లాడుతూ స్వామి ప్రవచనాలు ఈనెల 21 వరకు పెందుర్తి లోని వెంకటాద్రి కొండ మీద, ఉదయం 10గంటల నుండి సాయంత్రం ఐదు గంటలకు కొనసాగుతాయన్నారు. భక్తులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమానికి ఆధ్యాత్మికవాది ఎం చంద్రశేఖరరావు సంధానకర్తగా వ్యవహరించారు. అధిక సంఖ్యలో మహిళలు, అరుణాచల ఆశ్రమం భక్తులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి శౌర్య పతకంను సీఎం చేతుల మీదుగా అందుకున్న పాడేరు సీఐ సుధాకర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో అసాధారణ ప్రతిభ కనపర్చిన వారికి ఇచ్చే ముఖ్యమంత్రి శౌర్య పతకం (సి ఎం మెడల్) ను 2023 సంవత్సరానికి గాను పాడేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్ బొడ్డేపల్లి ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలో మంగళగిరి లో మంగళవారం జరిగిన 77 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా బొడ్డేపల్లి సుధాకర్ సీఎం మెడల్ ను అందుకున్నారు.ఈ సందర్భంగా ఈ అవార్డ్ రావడానికి కారణం అయిన అప్పటి ఎస్పీ సతీష్ కుమార్,అలాగే ప్రస్తుత అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా కి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తనకు అన్ని విధాలుగా విధి నిర్వహణలో సహకరించిన సహచర పోలీస్ సిబ్బందికి శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలియజేసారు.

## పోలీస్ మెడల్ ఫర్ గ్యాలంట్రీ అవార్డు అందుకున్న ఎలమంచిలి టౌన్ ఎస్సై పాపినాయుడు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** 77 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎలమంచిలి టౌన్ ఎస్ఐ కెల్ల పాపినాయుడు కు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో విశేష సేవలు అందించినందుకు గాను పోలీస్ మెడల్ ఫర్ గ్యాలంట్రీ అవార్డు ను బహుకరించారు. విజయవాడ, ఇందిర గాంధీ మున్సిపల్ స్టేడియం వద్ద జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డు ప్రదానం జరిగింది.

## పవన్ కల్యాణ్ ఆ విషయం ధైర్యంగా చెప్పలగడా?: పేర్నినాని

జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై మాజీ మంత్రి పేర్ని నాని తీవ్ర విమర్శలు గుప్పించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు మోసగాడైతే జనసేనాని గజమోసగాడని విమర్శించారు. 2014 నుండి 2019 వరకు పవన్ కల్యాణ్ వల్ల ఈ రాష్ట్రానికి ఏం ఒరిగింది? అని నిలదీశారు. పవన్ సినిమా, సీరియల్స్ డైలాగ్‌లు కొడతారన్నారు. ఓ టీషాప్ వ్యక్తి ఇచ్చిన డబ్బులతో జనసేనాని లారీని కొని దానిని మోడిఫై చేసి, వారాహి అని పేరు పెట్టారన్నారు. పవన్ కల్యాణ్‌కు దమ్ముంటే ఎన్ని స్థానాల్లో పోటీ చేస్తాడో చెప్పాలన్నారు. చంద్రబాబుతో కలిసి పోటీ చేస్తున్నాడా? లేడా? చెప్పాలన్నారు. కలిసి పోటీ చేస్తున్నామని చెప్పే ధైర్యం ఉందా? అని నిలదీశారు.

# మీ క్రెడిట్ కార్డ్ లిమిట్ తగ్గిందా?




బ్యాంకులు కొంత లిమిట్‌తో క్రెడిట్ కార్డులను జారీ చేస్తాయి. కార్డు తీసుకున్న వ్యక్తి ఆదాయం, సకాలంలో చెల్లింపులు చేయడం వంటివి పరిగణనలోకి తీసుకుని క్రెడిట్ లిమిట్‌ను బ్యాంకులు ఎప్పటికప్పుడు పెంచుతుంటాయి. అయితే కేవలం క్రెడిట్ కార్డు లిమిట్‌ను పెంచడమే కాదు.. అప్పుడప్పుడూ తగ్గిస్తుంటాయి కూడా.

గత కొన్ని రోజులుగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెందిన కస్టమర్లు క్రెడిట్‌కార్డు పరిమితులపై ఫిర్యాదులు చేస్తున్నారు. హఠాత్తుగా కార్డు లిమిట్ తగ్గిపోయిందంటూ ఆందోళన చెందుతున్నారు. ఎస్‌బీఐ ఒక్కటే కాదు.. గతంలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఆర్‌బీఎల్ వంటి బ్యాంకులు కూడా ఇలా చేశాయి. అయితే క్రెడిట్ కార్డు వినియోగదారుల ఖర్చులు, చెల్లింపుల ఆధారంగానే కార్డు పరిమితుల్లో పెంపు, తగ్గింపులు ఉంటాయనేది మనం గుర్తుంచుకోవాలి. ఇంతకీ కార్డు పరిమితిని బ్యాంకులు ఎందుకు తగ్గిస్తాయి.

**అధిక వినియోగం**

ఖాతాదారుల క్రెడిట్ కార్డు వినియోగంపై ఎప్పుడూ బ్యాంకులు కన్నేసి ఉంచుతాయి. క్రెడిట్ లిమిట్‌లో ఎంత మొత్తాన్ని ఖర్చు చేస్తున్నారో పరిశీలిస్తుంటాయి. ఒక క్రెడిట్ కార్డు కస్టమర్‌కు రూ.లక్ష వరకు లిమిట్ ఉందనుకుందాం. అందులో 30 నుంచి 40 శాతం వరకు ఖర్చుచేస్తే ఎటువంటి సమస్యా తలెత్తదు. లిమిట్‌లో 70 శాతానికి పైగా తరచూ వినియోగిస్తే.. రిస్క్ పొంచి ఉందన్న ఉద్దేశంతో సదరు బ్యాంకులు క్రెడిట్ లిమిట్‌ను తగ్గిస్తాయి.

**ఎక్కువ రోజులు వినియోగించకపోయినా**

క్రెడిట్ కార్డును అప్పుడప్పుడు వినియోగించే వారు కూడా క్రెడిట్ లిమిట్ సమస్యను ఎదుర్కొంటారు. ఇన్ యాక్టివేటెడ్ క్రెడిట్‌కార్డుల నుంచి బ్యాంకులకు ఎలాంటి ప్రయోజనాలు ఉండవు. దీంతో యాక్టివ్‌గా లేని కార్డుదారుల పరిమితిని బ్యాంకులు తగ్గిస్తాయి.

**బిల్లు చెల్లించకపోతే..**

క్రెడిట్ కార్డులను వినియోగించి కొందరు చెల్లింపులు చేయరు. దీంతో ఆలస్య చెల్లింపులకు బ్యాంకులు ఛార్జీలు విధిస్తాయి. దీనివల్ల క్రెడిట్ స్కోర్‌పైనా ప్రభావం పడుతుంది. ముఖ్యంగా మూడు నెలలకంటే ఎక్కువ కాలం పాటు డిఫాల్ట్ అయితే.. బ్యాంకులు క్రెడిట్ లిమిట్‌పై కోత విధిస్తాయి.

**ఇవీ కారణం కావొచ్చు**

తక్కువ సమయంలో ఎక్కువ క్రెడిట్ కార్డులు తీసుకున్నా బ్యాంకులు క్రెడిట్ లిమిట్‌ను తగ్గించే అవకాశం ఉంటుంది. దీంతో పాటు ఆర్థిక అస్థిరత, భౌగోళిక రాజకీయ అనిశ్చిత పరిస్థితులు వంటివి తలెత్తినప్పుడు ముందస్తు నష్ట నివారణ చర్యల్లో భాగంగా బ్యాంకులు వ్యక్తుల క్రెడిట్ లిమిట్‌ని తగ్గించేస్తాయి. కొవిడ్-19 మహమ్మారి విజృంభణ సమయంలో బ్యాంకులు చాలామంది కార్డు హోల్డర్ల క్రెడిట్ లిమిట్‌ను తగ్గించేశాయి.

# హైవేపై ఘోర ప్రమాదం.. నలుగురి ప్రాణం తీసిన లారీ..

**వరంగల్:** వాళ్లంతా తేనెను సేకరించి విక్రయాలు జరుపుతుంటారు.. అదే వారికి జీవనాధారం.. ఎప్పటిలానే అటవీ ప్రాంతంలో తేనె సేకరించి అమ్ముకునేందుకు పట్టణానికి ఆటోలో బయలుదేరారు. ఈ క్రమంలో మృత్యువు లారీ రూపంలో దూసుకొచ్చి.. అందరినీ కబళించింది. తెలంగాణలోని వరంగల్ జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు దుర్మరణం చెందారు. వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ దుర్ఘటన వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామం వద్ద చోటుచేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. బుధవారం వరంగల్- ఖమ్మం జాతీయ రహదారిపై అతివేగంగా వస్తున్న లారీ ఆటోను ఢీకొట్టింది. దీంతో ఆటో డ్రైవర్ సహా నలుగురు అక్కడికక్కడే మరణించారు. ఆటోలో ప్రయాణిస్తున్న మరో ఆరుగురు ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. లారీ వేగంగా వచ్చి ఢీకొట్టడంతో ఆటో నుజ్జునుజ్జైంది.

సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతులు అంతా తేనె విక్రయాలు జరుపుకునే వారని పోలీసులు తెలిపారు. ఆటోలో తేనె తీసుకొని వరంగల్ కు వస్తుండగా అతివేగంగా వచ్చిన లారీ ఢీకొట్టిందని..



అక్కడికక్కడే నలుగురు మృతిచెందినట్లు తెలిపారు. మృతుల వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

రాజస్థాన్ చెందిన లారీ డ్రైవర్ మద్యం, నిద్ర మత్తులో ఉండటమే ఈ ప్రమాదానికి కారణమని పేర్కొంటున్నారు. నిద్రమత్తులో డ్రైవర్ ఎదురుగా వస్తున్న ఆటోను ఢీకొట్టడంతోనే దినసరి కులీలు మరణించారని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

**గజ్వేల్‌లోనూ ఘోర ప్రమాదం..**

గజ్వేల్‌లోనూ ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. తుర్కపల్లి దగ్గర బస్సు లారీ ఢీకొన్నాయి. ఈ ఘటనలో కండక్టర్ స్పాట్లో మరణించారు. కండక్టర్ సాకలి బాల నర్సయ్య గా గుర్తించారు. ఆ ఘటన అనంతరం మృతదేహాన్ని పోలీసులు గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఐఓసీ డ్రైవర్ల వేతనాలు పెంచాలి



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** పరవాడ ఐఓసి గ్యాస్ డ్రైవర్ల వేతనాలు పెంపుదల చేయాలని బుధవారం లారీ డ్రైవర్లు పరిశ్రమ ఎదురుగా ఆందోళన నిర్వహించారు. ఈ ఆందోళనకు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ మద్దతు తెలిపారు. గ్యాస్ లారీ డ్రైవర్లకు యాజమాన్యం ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు వేతనాలు చర్యలు చేపట్టాలని , ఈఎస్ఐ, పిఎఫ్ అమలు చేయాలని, హెల్త్ కార్డులు రెన్యువల్ చేయాలని డిమాండ్ చేశారు. డ్రైవర్ల సమస్యలను పరిష్కారానికి యాజమాన్యం వెంటనే చర్చలు చేసి పరిష్కరించాలని యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎస్ సూరిబాబు డిమాండ్ చేశారు. యూనియన్ అధ్యక్షులు ప్రసాద్, దేవుడు, తాతారావు, పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు రెండు లక్షలువిద్యావేతనాలు పంపిణీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం సంఘం లో స్వతంత్ర దినోత్సవం సందర్భంగా కల్యాణ మండపంలో సుమారు 200 మందిపేద ఆర్యవైశ్య విద్యార్థిని విద్యార్థులకు రెండు లక్ష రూపాయలు విద్య వేతనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ మాజీ గవర్నర్, చార్టెడ్ అకౌంటెంట్ ఎం రామారావు విద్యా వేతనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు ఊరుకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. దేవస్థానం ఇస్తున్న విద్యావేతనానికి తన మామగారైన గ్రంధి హనుమంతరావు పేరు మీద 50 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. విద్యార్థులందరూ బాగా చదువుకుని మరో 10 మంది విద్యార్థులు సహాయం చేసే విధంగా ఎదగాలని ఆయన కోరారు. విద్యార్థులందరూ సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తొలుత శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. వీరిని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.

. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు బిళ్లపాటి కృష్ణకుమార్, కార్యదర్శి కొరుపోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు, ఉత్సవ కమిటీ చైర్మన్ ఉప్పల శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు

# ఆపరేషన్ చేసి కడుపులో కత్తెర మరిచిపోయారు

ఏదో సినిమాలో ఆపరేషన్ చేసి కడుపులో వాచ్ మారిపోయిన సీన్ మీకు గుర్తుండే ఉంటుంది. అయితే రీల్.. మరి రియల్ కూడా అలాంటి ఘటనలు జరుగుతోన్నాయి. ఏలూరు జిల్లా మెడికల్ కాలేజీలో ఓ మహిళకు ఆపరేషన్ చేసేటప్పుడు కడుపులో కత్తెర మరిచిపోయి కుట్లు వేశారు. ఆపరేషన్ తర్వాతా మహిళకు తరుచూ కడుపు నొప్పి రావడంతో స్కానింగ్ తీస్తే అసలు విషయం బయట పడింది. పెదపాడు మండలం ఎస్.కొత్తపల్లి గ్రామానికి చెందిన స్వప్న ప్రసవం కోసం ఆస్పత్రికి వచ్చింది.

గత ఏప్రిల్ 19 న ఆస్పత్రిలో చేరారు. దీంతో స్వప్నకు సిజేరియన్ చేశారు. తల్లిబిడ్డ ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. కొద్ది రోజుల తర్వాత స్వప్న డిశ్చార్జి అయి ఇంటికి వెళ్లిపోయారు. ఇంటికి వెళ్లిన స్వప్నకు తరుచూ కడపు నొప్పి



వచ్చేది. స్థానికంగా ఉన్న ఆర్ఎంపీ వద్దు చూపించుకుని మందులు వాడేది. కానీ కడుపు నొప్పి మాత్రం తగ్గలేదు. ఆగస్టు 8న స్వప్నకు తీవ్రమైన కడుపు నొప్పి రావడంతో తిరిగి అదే ఆస్పత్రికి తీసుకెళ్లారు.

అక్కడ పరీక్షించిన వైద్యలు స్వప్నను విజయవాడకు తీసుకెళ్లాలని సూచించారు. విజయవాడ వెళ్లి చూపించుకోగా.. వైద్యులు స్కానింగ్ తీసుకోవాలని చెప్పారు. స్కానింగ్ తీసుకున్న తర్వాత వైద్యులుకు చూపిస్తే.. కడుపులో కత్తెర ఉన్నట్లు గుర్తించారు. దీంతో స్వప్నకు ఆపరేషన్ చేసిన వైద్యులు కత్తెర బయటకు తీశారు. కడుపులో కత్తెరపై ఏలూరు మెడికల్ కాలేజీ సూపరింటెండెంట్ ప్రశ్నించగా.. కడపులో కత్తెర మరిచిపోయింది నిజమేనని ఒప్పుకున్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ కమిటీ కూడా ఏర్పాటు చేశారు.

గతంలో కూడా ఇలాంటి ఘటనలు జరిగాయి. కొద్ది రోజుల క్రితం నల్గొండ జిల్లా బచ్చన్నగూడెం గ్రామానికి చెందిన దోటి జ్యోతి కడుపులో వైద్యులు కత్తెరను మర్చిపోయారు. కడుపు నొప్పితో బాధపడుతున్న ఆమెను మరో ఆస్పత్రికి తీసుకెళ్లగా.. అసలు విషయం బయటపడింది. జ్యోతి కడుపులో దాదాపు 10 అంగుళాల కత్తెర ఉన్నట్లు ఎక్స్ రేలో తేలింది. ఆమెకు వెంటనే శస్త్ర చికిత్స చేసి కత్తెర బయటకు తీశారు. నాలుగేళ్ల క్రితం నిమ్స్ లో కూడా ఇలాంటి ఘటనే జరిగింది.

# ప్రముఖ రచయిత కొడవటిగంటి కుటుంబరావు వర్ధంతి (ఆగస్ట్ 17)

కొడవటిగంటి కుటుంబరావు , ప్రసిద్ధ తెలుగు రచయిత, హేతువాది. కొకు గా చిరపరిచితుడైన ఆయన తన యాభై ఏళ్ళ రచనా జీవితంలో పది పన్నెండు వేల పేజీలకు మించిన రచనలు చేసాడు. చందమామ పత్రికను చందమామగా తీర్చిదిద్దిన ప్రముఖులలో ఆయన అగ్రగణ్యుడు. సమకాలీన మానవ జీవితాన్ని పరామర్శించి, విమర్శించి, సుసంపన్నం చేసేదే సరైన సాహిత్యంగా ఆయన భావించాడు.



కొకు గుంటూరు జిల్లా, తెనాలి లోని ఒక మధ్య తరగతి బ్రాహ్మణ కుటుంబంలో 28 అక్టోబర్ 1909 న జన్మించాడు. తెనాలిలో పాఠశాల చదువు 1925 వరకు సాగింది. చిన్నవయసులోనే 1914లో తండ్రీ, 1920లో తల్లీ మరణించడంతో మేనమామ వద్ద పెరిగాడు. ఆయన చిన్నతనం గ్రామీణ జీవితంతో పెనవేసుకు పోయింది. కవీ, రచయితా అయిన అన్నయ్య వెంకటసుబ్బయ్య ద్వారా కొకు సాహితీ రంగప్రవేశం జరిగింది. ఆ కాలంలోనే ఆయనకు పాశ్చాత్య సాహిత్య పరిచయమూ జరిగింది. పదమూడేళ్ళ లేత వయసులోనే కొన్ని పద్యాలు, ఒక అసంపూర్ణ థ్రిల్లరు నవలా రాసాడు. అయితే కొద్ది కాలంలోనే వాటిని వదిలిపెట్టేసాడు. 1925లో ఉన్నత విద్య పూర్తికాక మునుపే 11 ఏళ్ళ పద్మావతితో ఆయన పెళ్ళి జరిగింది.1925 నుండి 1927 వరకు గుంటూరు ఆంధ్రా క్రిస్టియన్ కళాశాలలో ఇంటర్మీడియేట్ చదివాక, 1927-29 కాలంలో మహారాజా కళాశాల, విజయనగరంలో బియ్యే ఫిజిక్సు చదివాడు. ఈ కాలంలోనే రచనా వ్యాసంగాన్ని సీరియస్సుగా మొదలుపెట్టాడు. బియ్యే చివరికి వచ్చేసరికి ఆయన నాస్తికునిగా మారిపోయాడు.

1929లో కాశీ హిందూ విశ్వవిద్యాలయంలో ఎం.ఎస్.సి ఫిజిక్సులో చేరాడు. 1930లో కొకు తొలి రచన సినిమా ఓరియంటల్ వీక్లీలో ప్రచురితమైంది. ఆయన మొదటి కథ ప్రాణాధికం గృహలక్ష్మి మాసపత్రికలో అగ్రస్థానం పొందింది. అంతర్జాతీయంగా అలుముకున్న ఆర్థిక సంక్షోభం కారణంగా ఎం.ఎస్.సి రెండో సంవత్సరం చదువు ఆగిపోయింది. 1931లో కొంతకాలం పాటు వరంగల్లులో ఉండి పిల్లలకు ప్రైవేట్లు చెప్పారు. చక్రపాణి, పిల్లలమర్రి బాలకృష్ణశాస్త్రి, పిల్లలమర్రి సాంబశివరావులతో కలిసి యువ ప్రెస్‌ను స్థాపించి యువ పత్రికను ప్రారంభించాడు.

1939లో భార్య పద్మావతి మరణించింది. 1940 - 42 మధ్య కాలంలో ఆంధ్ర పత్రికలో పనిచేసాడు. ఆ కాలంలో జరుక్‌శాస్త్రి (జలసూత్రం రుక్మిణీనాథశాస్త్రి) ఆయనకు సహోద్యోగి. 1942 లో నాలుగు నెలల పాటు ఒక మెటలు కర్మాగారంలో పనిచేసాడు. 1942 జూలై నుండి 1943 జనవరి వరకు సిమ్లాలో జాతీయ యుద్ధ ప్రచారక సమితిలో కాపీరైటరుగా పనిచేసాడు. 1944లో ఒడిషా జయపూరులో ఇన్స్పెక్టరేట్ ఆఫ్ మెటల్ అండ్ స్టీల్‌లో ఆర్నెల్ల పాటు ఫోర్మనుగా పనిచేసాడు.

మొదటి భార్య చనిపోయాక రెండవ పెళ్ళి చేసుకొన్నాడు. రెండవ పెళ్ళి జరిగిన రెణ్ణెల్లకే భార్య అనారోగ్యంతో మరణించడంతో 1945లో వరూధినిని మూడవ పెళ్ళి చేసుకున్నాడు. 1948లో మూణ్ణెల్ల పాటు బొంబాయి ఎయిర్ ఇండియా కార్యాలయంలో ఎకౌంట్సు క్లర్కుగా పనిచేసాడు. 1948లో ఆంధ్రపత్రిక దినపత్రికలో చేరి 1950-51లో వారపత్రిక సంపాదకత్వం నిర్వహించాడు. అదే సంవత్సరం కినిమా వారపత్రిక సంపాదకత్వం కూడా నిర్వహించాడు. 1952, జనవరి 1 నుండి చనిపోయే వరకూ చందమామలో పనిచేసి ఆ పత్రిక అత్యున్నత స్థితికి రావటానికి ఎంతో కృషి సలిపాడు.

జగత్తులో స్థలము (space), కాలము (time) అనే రెండు కొలతలు ఉన్నట్టు శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. జగత్తుకు ఈ రెండు కొలతలే కాకుండా బుద్ధి అనేది కొలతగా పనిచేస్తుంది అనే సిద్ధాంతాన్ని బుద్ధికొలత వాదం అనే పేరుతో ఇతడు ప్రతిపాదించాడు. ఈ ప్రతిపాదన అనేక చర్చలకు దారితీసింది. ఆగస్ట్ 17, 1980 న వీరు మరణించారు.

**డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్**
**9490833108.**

# విద్యార్థులకు బాల్యవివాహాలు, బాలకార్మికతపై పోటీలు



**విజయనగరం:** బాలలకు అందుబాటులో న్యాయం అనే కార్యక్రమంపై యూత్‌క్లబ్, బెజ్జిపురం స్వచ్ఛందసంస్థ వివిధ ప్రభుత్వ శాఖల భాగస్వామ్యంతో జిల్లాలోని 14 మండలాల్లో బాలకార్మిక నిర్మూలన, బాల్యవివాహ నిరోధం, బాలలపై లైంగిక వేధింపులు అరికట్టే లక్ష్యంతో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్టు ఆ సంస్థ డైరక్టర్ ఎం.ప్రసాదరావు తెలిపారు. కైలాష్ సత్యర్థి బాలలనిధి సహకారంతో ఈ కార్యక్రమాలను జిల్లాలోని విజయనగరం, నెల్లిమర్ల, గుర్ల, చీపురుపల్లి, మెరకముడిదాం, బొండపల్లి, గజపతినగరం, రాజాం, తెర్లాం, రామభద్రపురం, బాడంగి, గంట్యాడ, భోగాపురం, పూసపాటిరేగ మండలాల్లో చేపడుతున్నట్టు పేర్కొన్నారు. దీనిలో భాగంగా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ మండలాల్లోని 10 జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలు, 3 కెజిబివి పాఠశాలలు, ఒక బాలికల గురుకులంలో బాల్య వివాహాలు, బాలకార్మికత అంశంపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి స్వాతంత్ర్య దినోత్సవం నాడు ప్రతి విద్యాసంస్థలో విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేసినట్టు తెలిపారు. బాల్యవిముక్తి లక్ష్యంగా చేపడుతున్న కార్యక్రమాల ద్వారా ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్టు పేర్కొన్నారు.

# మెడల్ అందుకున్న ఖ్యాతి రాజేశ్వరి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15వ తేదీన సెయింట్ జోసఫ్ కాలేజ్ ఫర్ ఉమెన్ జ్ఞానాపురం కళాశాల మైదానంలో కవాతు నిర్వహించారు.

1వ కాంటిజెంట్‌లో కుడి మార్కర్‌గా డోనేడ్‌లో బి.ఎస్.సి మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థిని కె.ఖ్యాతి రాజేశ్వరి పాల్గొని ముఖ్య అతిథిగా విచ్చేసిన పల్లవి వైమా ద్వారా మెడల్ అందుకున్నారు.

# అగ్నిప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** పట్టణ మున్సిపాలిటీ గాంధీనగర్ లో ఉన్న స్థానిక అలివేలు మంగ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో బుధవారం నాడు విద్యార్థులకు అగ్నిమాపక ప్రమాదాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మాక్ డ్రిల్ లో భాగంగా అగ్నిప్రమాదం జరిగినప్పుడు ఫైర్ సిలెండర్ ని ఎలా ఉపయోగించాలి,వివిధ అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు ఏ విధంగా ప్రమాదాలలో చిక్కుకున్న వారిని కాపాడాలి అనే విషయాలను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ ఆర్.రాంబాబు,స్టేషన్ సిబ్బంది, పాఠశాల కరెస్పాండెంట్ కామేశ్వరీ,ప్రిన్సిపాల్ ధీరజ్ నాగ్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# పెదముసిడివాడ లో స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో మాజీ సైనికులకు ఘన సత్కారం



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం పెదముసిడివాడ గ్రామంలో సర్పంచ్ పల్లా నాగమణి, కబాడీ అప్పారావు ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా గ్రామం నుంచి దేశానికి విశిష్ట సేవలు అందించిన 26 మంది మాజీ సైనికులను దుస్సాలువ , జ్ఞాపిక మరియు పంచాయతీ విశిష్ట సేవ సర్టిఫికెట్ తో ఘనంగా సత్కరించారు. నక్కవానిపాలెం గ్రామ ఎలిమెంటరీ స్కూల్ కి కబాడీ అప్పారావు తన సొంత నిధులు 10 వేలు రూపాయలతో ఆఫీస్ టేబుల్,కుర్చీలు అందజేశారు. అనంతరం జడ్పీహెచ్ఎస్ స్కూల్లో 10వ తరగతిలో అత్యున్నత మార్పులు సాధించిన వారికి ఈ ఏడాది కూడా తమ సొంత నిధులతో 10వేలు రూపాయలు ప్రోత్సాహకారం అందించారు.మాజీ ఎంపీటీసీ కలవలపల్లి గోవిందరాజు 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన మొదటి ఇద్దరికీ 2,000 రూపాయలు చొప్పున అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,నాయకులు,సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో ఆగస్టు 22 నుంచి కారేరిఇష్టి యాగం



తిరుమలలో ఆగస్టు 22 నుంచి 26 తేదీ వరకు కారేరిఇష్టి యాగం, వరుణజపం, పర్జన్యశాంతి హోమం నిర్వహించాలని టీటీడీ నిర్ణయించింది. సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి.. దేశం రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఈ యాగాలు చేస్తున్నట్లు తెలిపింది. కారేరిఇష్టి యాగాన్నితిరుమలలోని ధర్మగిరి వేద విజ్ఞాన పీఠంలో రుత్వికులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. ఈ యాగాన్ని మొదటగా గణపతి పూజతో ప్రారంభించనున్నారు. ఈ యాగానికి సంబంధించిన ఏర్పాట్లను వేద విజ్ఞాన పీఠం ప్రిన్సిపల్ అవధాని చూస్తున్నారు.

కారేరిఇష్టి యాగాన్ని 32 మంది వేద, శ్రౌత, స్మార్థపండితులు, రుత్వికులు ఐదు రోజులపాటు ప్రతి రోజు ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహిస్తారని టీటీడీ తెలిపింది. కారేరిఇష్టి గాన్ని నల్ల వస్త్రాలు ధరించి నిర్వహిస్తారు. మేఘాలను ప్రసన్నం చేసుకోవడానికి నల్లని వస్త్రాలు ధరిస్తారని పండితులు చెబుతున్నారు. ఈ యాగం వల్ల దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని వివరిస్తున్నారు. యాగంలో బియ్యం, తేనే ఉపయోగించనున్నారు.

ఈ యాగాన్ని ప్రారంభించే ముందు ఓ గుర్రాన్ని, గొర్రెను యజ్ఞగుండం అభిముఖంగా తీసుకొస్తారు. అవి తలలూపిన తరువాత యజ్ఞాన్ని ప్రారంభిస్తారు. కారీరిఇష్టి యజ్ఞంలో భాగంగా వరుణ జపం కూడా చేస్తారు. వరుణ మంత్రాన్ని పాఠించి.. వరుణ దేవుడిని ప్రర్థిస్తారు. 26న శాంతి హోమం, మహాపూర్ణాహుతితో యాగం ముగుస్తుంది. గతంలో కూడా టీటీడీ కారేరిష్టి యజ్ఞం చేసింది. 2017 ఈ యాగాన్ని నిర్వహించారు. 6 సంవత్సరాల తర్వాత మళ్లీ ఇప్పుడు నిర్వహించనున్నారు.

బుధవారం తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. స్వామివారి సర్వ దర్శనానికి 15 గంటలు పడుతున్నట్లు టీటీడీ అధికారులు తెలిపారు.

ప్రత్యేక దర్శనానికి నాలుగు గంటల సమయం పడుతుందని పేర్కొన్నారు. కాగా మంగళవారం స్వామివారిని 78 వేలకు పైగా భక్తులు దర్శించుకున్నారు. ఇందులో 26,436 మంది తలనీలాలు సమర్పించారు. మంగళవారం శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.94 కోట్లు వచ్చినట్లు అధికారులు తెలిపారు.

# పట్టణ ఎస్సైకి పోలీస్ మెడల్ ఫర్ గ్యాలంటరీ అవార్డు



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** 77 వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదగా పోలీస్ మెడల్ ఫర్ గ్యాలంట్రీ అవార్డును యలమంచిలి పట్టణ ఎస్సై కెల్ల పాపినాయుడు అందుకున్నట్లు బుధవారం నాడు మీడియాకు తెలియజేశారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో విశేష సేవలు అందించినందుకు గాను 2021 వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పోలీస్ మెడల్ ఫర్ గ్యాలంటరీ అవార్డును ప్రధానం చేశారు.ఎంతో గౌరవ ప్రదమైన ఈ అవార్డును పొందినందుకు స్థానిక పోలీసులు ఆయనకు అభినందనలు తెలిపారు.

# ఎల్ వి ప్రసాద్ ఆసుపత్రి లో హెూమ్ కేర్ సేవలు ప్రారంభించిన సినీనటి శ్రీ లీల

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం : ఎల్. వి ప్రసాద్ నేత్ర వైద్యశాల, స్నేహ సంధ్య ఏజ్ కేర్ ఫౌండేషన్ వారి సహకారంతో వృద్ధాశ్రమాలలోని వారికి కంటి పరీక్షలు, హెూమ్ కేర్ సేవలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సినీనటి శ్రీ లీల ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల, జిఎంఆర్ వరలక్ష్మి క్యాంపస్, విశాఖపట్నం వద్ద ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ద్వారా ఏడాదికి 25 వృద్ధాశ్రమాలు లేదా 1500 మంది లబ్ధిపొందుతారు. ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్యశాల, జీఎంర్ వరలక్ష్మి క్యాంపస్ నకు 20 కి.మీ పరిధిలోని వారికి హెూమ్ కేర్ సేవలను అందిస్తారు. పేదలు, వృద్ధులు, స్త్రీలు, పిల్లలు, దివ్యాంగులు పట్ల ప్రత్యేక దృష్టి సారిస్తారు.

ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రంగా అవసరమున్నవారికి అత్యుత్తమ కంటి చికిత్సలు అందిస్తూ అంధత్వ నివారణకు కట్టుబడిన ఉన్నత సంస్థ. అందరికి సార్వత్రిక నేత్ర ఆరోగ్యం అందించాలనే అంశంలో కీలక పాత్ర పోషిస్తున్నాది. అందరికి ఉత్తమమైన నేత్ర సంరక్షణ సేవలు అందుబాటులోకి తేవాలనే సదుద్దేశ్యంతో వృద్ధాశ్రమాలలోని వారికి కంటి పరీక్షలు, హెూమ్ కేర్ సేవలను ఈరోజు ప్రారంభించారు. అందరికి ఉత్తమ కంటి చూపును అందించాలనే ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల వారి ప్రయత్నానికి చేయూతనివ్వటం మాకెంతో సంతోషదాయకమని ఈ సదర్భంగా స్నేహ సంధ్య ఏజ్ కేర్ ఫౌండేషన్ నిర్వాహకులు పేర్కొన్నారు. ఆరోగ్య సంరక్షణను ప్రజల దరికి చేర్చటం ద్వారా ఆరోగ్య మౌలిక వసతులను మరింత బలోపేతం చేయాలని భావిస్తున్నామని స్నేహ సంధ్య ఏజ్ కేర్ ఫౌండేషన్ ట్రస్టీ తెలిపారు.

ఈ సందర్భంగా మాట్లాడిన డా.అవినాష్ పతంగే, నెట్వర్క్ డైరక్టర్, అకాడమీ ఫర్ ఐ కేర్ ఎడ్యుకేషన్, ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల ముందుగా ఈ కార్యక్రమాన్ని ఆవిష్కరించిన సినీ నటి శ్రీ లీల కి హృయపుర్వక ధన్యవాదాలు తెలిపారు. వృద్ధాశ్రమాలలోని వారికి విశాఖ ప్రజలకు వారి ఇంటి వద్దనే ప్రాథమిక కంటి సంరక్షణ ప్రత్యేక సేవలు అందుబాటులోనికి తేవటం ద్వారా ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల సమగ్రమైన పాత్ర పోషిస్తుంది అన్నారు. ఈ నిర్వహణకు తమ పూర్తీ మద్దతును అందిస్తున్న స్నేహ సంధ్య ఏజ్ కేర్ ఫౌండేషన్ వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

వృద్ధాశ్రమాలలోని వారికి కంటి పరీక్షలు కార్యక్రమంలో భాగంగా శిక్షణ పొందిన టెక్నీషియన్లు, ఆప్టోమేట్రిస్టులు ఈ ఆశ్రమాలను సందర్శించి కంటి సమస్యలు గుర్తించుటకు ప్రాథమిక పరీక్ష నిర్వహిస్తారు. అవసరమైన వారికి కళ్ళద్దాలను సిఫారసు చేస్తారు. అవసరాన్ని బట్టి నేత్ర వైద్యులతో విడియో సంప్రదింపులు చేస్తారు. నేత్ర వైద్యుల సలహానునసరించి తదుపరి చికిత్సకు ఎల్. వి ప్రసాద్ నేత్ర వైద్యశాలను సూచిస్తారు. ఈ సేవలు అన్ని వారికి ఉచిచింగా అందిస్తారు.

హెూమ్ కేర్ సేవలలో భాగంగా ఈ నేత్ర వైద్యశాల నుంచి 20 కి.మీ పరిధిలోని ప్రజలకు వారి ఇంటి వద్దనే శిక్షణ పొందిన టెక్నీషియన్లు, ఆప్టోమేట్రిస్టులు కంటి చూపుకు సంబంధించి, కంటి లోపలి ఒత్తిడి,యాంటీరియర్, పోస్టీరియర్ విభాగపు ఇమేజ్ లను అప్ లోడ్ చేయటం ద్వారా సమగ్ర కంటి పరీక్షలు నిర్వహిస్తారు. నేత్ర వైద్యులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహిస్తారు. వద్యుల సలహా ప్రకారం అధునాతన కటి పరీక్షలు చేస్తారు. సరియైన కల్లాద్దాలు సూచించుట తోపాటు ఇ-ప్రిస్క్రిప్షన్ అందచేస్తారు. శస్త్ర చికిత్స అవసరమైతే ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాలను రిఫర్ చేస్తారు.

ఈ సందర్భంగా ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్సిట్యూట్ , జి. ఎమ్. ఆర్ వరలక్ష్మి క్యాంపస్, ప్రధానాధికారి డా.భావిక్ పంచాల్ మాట్లాడుతూ ఈ సేవలను విశాఖపట్నంలోనూ పరిసర ప్రాంతాలకు విస్తరించు ప్రతిపాదన ఉంది అన్నారు. నేత్ర చికిత్స సేవలు అందుబాటులో లేకపోవటం లేదా ఆర్ధిక స్థోమత లేకపోవటం వలన అవసరమైన ఎవరూ కూడ కంటి చూపును కోల్పోకుండా కాపాడటమే తమ లక్ష్యంగా తెలిపారు.

మరిన్ని వివరాలకు సంప్రదించలని 6302432118 కోరారు.

# అనకాపల్లి జిల్లా సమస్యలను చంద్రబాబు నాయుడుకు వివరించిన నాగ జగదీష్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** 77వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా విశాఖపట్నంలో సమాఖ్య వాక్ కు వచ్చిన సందర్భంగా విశాఖ విమానాశ్రయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుతో అనకాపల్లి జిల్లా సమస్యలు, రాజకీయ పరిస్థితులపై అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు వివరించారు. చంద్రబాబు సమస్యలపై మాట్లాడి వివరాలు తీసుకున్నారు. మూడు సుగర్ ఫ్యాక్టరీలు మూతపడడంతో రైతాంగం చెరకు ఉత్పత్తిని ఆపేసారని, ఫ్యాక్టరీని నమ్ముకున్న కార్మికులు ఉద్యోగులు దిక్కు తోచని స్థితిలో ఉన్నారని రావలసిన జీతాలు, బకాయిలు రైతుకు చెల్లించవలసిన బకాయిలు సకాలములో వైసిపి ప్రభుత్వం ఇవ్వకపోవడంతో వారి జీవితాలు రోడ్డున పడ్డాయని, అలాగే సాగునీరు ప్రాజెక్టులకు అర కొర నిధులు మంజూరు చేయడం పనులు చేపట్టకపోవడం గ్రోయిన్లకు ఐదు కోట్లు నిధులు ఇస్తే జిల్లాలో కొంత మేరకు సాగునీరు అందించే అవకాశాలు ఉన్నప్పటికీ మంత్రులు నీటిపారుదల శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని, జిల్లా నీటి పారుదల శాఖ ఎస్ఈ కార్యాలయం లేకపోవడం రైతాంగ సమస్యలు చెప్పుకోలేని పరిస్థితుల్లో ఉన్నారని, విస్సన్నపేట భూములపై ఆర్డీవో విచారణ కమిటీ విషయాన్ని బహిర్గతం చేయలేదని, టిడ్కో గృహాలు నేటికీ లబ్ధిదారులకు ఇవ్వకపోవడం తెలుగుదేశం హయాంలో మంజూరు చేసిన లబ్ధిదారులను రద్దుచేసి విశాఖ దక్షిణ నియోజకవర్గం లబ్ధిదారులకు కేటాయించారని దీనిపై ఆందోళన నిర్వహించామని సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తున్నామని, జిల్లా రాజకీయ సమీకరణాలను పార్టీ అంతర్గత విషయాలను చంద్రబాబు నాయుడుకు నాగ జగదీష్ వివరించారు.

# వార్డులో ఘనంగా స్వాతంత్ర సమరయోధుడు సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వేడుకలు



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధిలో శెట్టిబలిజి వీధిలో ఉన్న స్వతంత్ర సమరయోధులు సర్దార్ గౌత్ లచ్చన్న గారు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాథం (జగన్) పాల్గొన్నారు.ముందుగా గౌత్ లచ్చన్న విగ్రహానికి పూలమాల అలంకరణ చేసి ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి కల్లేపల్లి శ్రీనివాస్ వర్మ,డీవీ. అప్పారావు,ప్రగడ దానయ్య, గెద్దాడ రాంబాబు, గెద్దాడ అప్పారావు, బొండ పైడిరాజు, పోతల కృష్ణ,శ్రీనివాస్ నాయుడు, కనక సత్యం, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# డి ఆర్ డిపో భవనము అందుబాటులోకి తీసుకొచ్చి సేవలు అందించాలని అధికారులను కోరుతున్న గ్రామస్థులు



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** సుమారు 40 నుండి 50 సంవత్సరాల క్రితం నిర్మించిన గిరిజన సహకార సంస్థ డిపో భవనము అప్పట్లో 4 పంచాయతీలు కలిపి ఉమ్మడిగా ఉండేది గిరిజనులకు నిత్యవసర సరుకులు బియ్యము పప్పు ఉప్పు అనేక రకమైనటువంటి సరుకులు ఈ భవనంలో క్రయ విక్రయాలు జరుగుతుండేవిజ

సుమారు 15 సంవత్సరాల క్రితం నుండి ఈ భవనం శిథిల వ్యవస్థకు చేరుకుంది ఇక్కడ రాత్రి సమయంలో జంతువులు తిరిగే అవకాశం ఉంది అని గ్రామస్తులు భయభ్రాంతులకు ఆందోళన చెందుతున్నారు ఈ విషయంపై జిల్లా కలెక్టర్ గారికి సంబంధిత అధికారులకు మరియు అరకు వేలి ఎమ్మెల్యే గారికి ఎన్నోసార్లు మొరపెట్టుకున్న దీనిమీద స్పందించక పోవడం చాలా దారుణమని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ గారు సివిల్ సప్లై గిరిజన సహకార సంస్థ అధికారులు, గౌరవ అరకు వేలి ఎమ్మెల్యే సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి నూతన డిఆర్ డిపో భవనము నిర్మించి ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చి మెరుగైన సేవలు అందించాలని కాంగ్రెస్ పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నాము లేనియెడల భారీ ఎత్తున గిరిజనుల కోసం పోరాటం చేయడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని సంబంధిత అధికారులకు తెలియజేస్తున్నాను ఈ కార్యక్రమంలో ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ శ్రీ తెలగంజి సోమేశ్వరరావు, పిసిసి సభ్యుడు పి.చిన్న స్వామి, ఆదివాసి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కిలో జగనాదం, కాంగ్రెస్ పార్టీ నాయకులు కిల్లో రాజు బాబు, తాంగుల పరశురాం తాంగులాప్పారావు మహిళలు గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

క్లాసిఫైడ్స్, ప్రకటనల కొరకు సంప్రదించండి
8885687610,
7981904385

## ఆదర్శ నీయులైన అటల్ బిహారి వాజపాయ్



నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం లోని బీజేపీ పార్టీ కార్యాలయం నందు భారత రత్న మాజీ ప్రధాని కిర్తి శేషులు అటల్ బిహారి వాజపేయి వర్ధంతి సందర్భంగా నేడు ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు అయనచేసిన చేసిన సేవలు ను స్మరణ చేసుకున్నారు హై వే ల విస్తరణ సొంతంగా ఇల్లు లేకుండా ప్రభుత్వం భవనంలో అయన మరణించిన విషయం ను అతని నిజాయితీ కీ నిదర్శనం అని మండలం పార్టీ అధ్యక్షులు కోసూరి శ్రీను వాసు అన్నారు ఈయన ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది ఈయన తో పాటు పాకలపాటి రవివర్మ, పోల్నాటి నానాజీ, సేనాపతి సూర్యరావు, దేవర రామకృష్ణ యాదవ్, తిరునగరి, గణేష్, నానాజీ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాయామ పోటీలలో విజేతలకు బహుమతి ప్రదానం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక జార్జి క్లబ్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా క్లబ్ జిమ్ సభ్యులకు వివిధ పోటీలను నిర్వహించారు. పోటీలలో దండీలు, బస్కీలు ,స్కిప్పింగ్ వ్యాయామ క్రీడల్లో విజేతలైన వారికి క్లబ్బు అధ్యక్ష కార్యదర్శులు బుద్ధ కాశీ విశ్వేశ్వరరావు మల్ల చంద్రశేఖర్ కోశాధికారి ఆళ్ల వెంకట నూకేశ్వరరావు బహుమతులందజేశారు. కార్యక్రమంలో జిమ్ కోచ్ ఎంఎన్ఎస్ అప్పారావు, దాడి బుజ్జి (వైభవ్) తదితరులు

## వింత కాదు అంతకు మించి.. మూడు కాళ్లతో పుట్టిన మేక, కొబ్బరి చెట్టుకు ఆరు తలలు





ఏలూరు: సృష్టికి భిన్నంగా ఏది జరిగినా చాలా ఆసక్తికరంగా ఉంటుంది. అదో వింతగా భావించే పరిస్థితి కనిపిస్తుంది. మనుషులు, పక్షులు, జంతువులు పుట్టుకతోనే తమ సహజత్వాన్ని కోల్పోతే నిజంగా అది వింతగాను ఆసక్తికరంగాను మారుతుంది. ఇలాంటి కొన్ని ఆసక్తికరమైన అంశాలు మనం చూద్దాం..

**నరికేసిన అరటిచెట్టుకు మళ్లీ గెల**

పశ్చిమగోదావరి జిల్లా వీరవాసరం మండలం అండలూరు గ్రామంలో విచిత్రం చోటుచేసుకుంది. అరిటి గెల పండిన తరువాత నరికివేసిన చెట్టు నుండి మరో గెల వచ్చింది. ఈ ఘటనను అక్కడి స్థానికులు విచిత్రంగా చెప్పుకుంటున్నారు. సాధారణంగా అరటి చెట్టుకు ఒక గెల మాత్రమే కాస్తుంది. అరటి గెల తయారైన తర్వాత అరటి చెట్టును నరికేస్తారు. ఆ విధంగానే రెండు నెలల క్రితం నరికివేసిన అరటి చెట్టు మధ్యలో నుంచి మరో అరటి గెల వచ్చిది. అండలూరు గ్రామానికి చెందిన మేడిచర్ల శ్రీమన్నారాయణ పెరటి తోటలో అరటి చెట్లను పెంచుతున్నాడు. ఒక అరటి చెట్టు వేసిన గల తయారు కావడంతో అరటి గెలను కోసి తరువాత చెట్టును కూడా నరికివేసాడు. నరికేసిన అరటి చెట్టు మధ్యలో నుండి మరో అరటి గెల వచ్చింది. నరికేసిన అరటి చెట్టు నుండి మరో గెల రావడాన్ని స్థానికులు అసక్తిగా చూస్తున్నారు.

**కొబ్బరిచెట్టుకు ఆరు తలలు**

ఆకివీడు మండలం పెదకాపవరం పంచాయతీ పరిధిలోని గంటలరాయుడుపేటలో మరో విచిత్ర ఘటన చర్చనీయాంశంగా మారింది. కఠారి శ్రీనివాస్ కి చెందిన ఆక్వా చెరువుపై ఒక కొబ్బరి చెట్టుకు ఆరు తలలు వచ్చాయి. సాధారణంగా కొబ్బరి చెట్టుకు ఒకటే తల ఉంటుంది. అయితే ఈ కొబ్బరి చెట్టు రెండు పలవులగా విడిపోయి ఆరు తలలు వచ్చాయి. మొక్కను పాతేటప్పుడు మామూలుగానే ఉందని, పెరిగే సమయంలో ఆరు తలలు ఏర్పడ్డాయని యజమాని కటారి శ్రీనివాస్ చెప్తున్నారు. ఆరు తలల నుండి కొబ్బరికాయలు కాయడం ఆసక్తిగా చూస్తున్నారు. చుట్టుపక్కల గ్రామాల వాళ్లు, స్థానికులు ఈ వింత కొబ్బరిని చుట్టను చూసేందుకు ఆసక్తిగా వస్తున్నారు.

**మూడు కాళ్ల మేక**

మొక్కలు, చెట్లలోనే కాదు జంతువుల్లో కూడా విచిత్ర సంఘటన వెలుగు చూస్తున్నాయి. మూడు కాళ్లతో పుట్టిన ఒక మేక అందరిని ఆశ్చర్యాన్ని గురిచేస్తుంది. సహజంగా నాలుగు కాళ్లతో మేకలు పుడతాయి. చాలా అరుదుగా రెండు, లేక మూడు కాళ్లతో అప్పుడప్పుడు మేకలు జన్మిస్తుంటాయి. కాని ఇవి వెంటనే చనిపోతాయి. జీలుగుమిల్లి మండలం, ఉదయభాస్కర కాలనీలో గొల్లపల్లి రవి కి చెందిన మేక రెండు పిల్లలకు జన్మనిచ్చింది. అందులో ఒకటి నాలుగు కాళ్లతో పుడితే, మరొకటి మూడు కాళ్లతో పుట్టింది. మూడు కాళ్లతో పుట్టిన మేక పూర్తి ఆరోగ్యంగా ఉంది. మేకలతో కలిసి ఆహారానికి అడవుల్లోనికి వెళుతుంది. మూడు కాళ్ల మేకను గ్రామస్తులు ఆసక్తిగా చూస్తున్నారు. జన్యుపరమైన లోపాల వల్ల ఇటువంటి ఘటనలు జరుగుతాయని పశుసంవర్ధక శాఖ వైద్యులు చెబుతున్నారు.

## అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీపీ



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మండలంలోని తుమ్మపాల గ్రామ పరిధిలో గల గుండాల వీధి నాలుగవ అంగన్వాడి కేంద్రాన్ని అనకాపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు గొర్లి సూరిబాబు బుధవారం ఆకస్మికంగా సందర్శించారు ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రం రికార్డు లను పరిశీలించారు. . రికార్డుల్లో పదో తారీకు నుంచి 16వ తారీకు వరకు అటెండెన్స్ నమోదు చేయలేదని అలాగే స్టాక్స్ లో కూడా హెచ్చుతగ్గులు ఉండడం చూసి అంగన్వాడి టీచర్ పై అగ్రహం వ్యక్తం చేశారు. పై అధికారులకు వెంటనే ఫోన్లో సమాచారం అందించి అంగన్వాడి సెంటర్ మీద దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు . అలాగే అంగన్వాడి సెంటర్ ను గుండాల వీధి మెయిన్ రోడ్డు పక్కకు మార్చాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఈపిఓపిఆర్డి కే ధర్మారావు, వైస్ ఎంపీపీ విల్లూరి కుమారి చంద్రశేఖర్, గ్రామ కార్యదర్శి,మార్టూరు సర్పంచ్ కరణం రెవెన్యూ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు నియోజకవర్గ నాయకుల సమీక్షా సమావేశం




పాడేరు, (విశాఖ సమాచారమ్): అల్లూరి సీతారామరాజు జిల్లాలోని పాడేరు మండల కేంద్రంలో జరిగిన పాడేరు నియోజకవర్గ నాయకుల సమీక్షా సమావేశానికి ముఖ్య అతిధిగా ఉత్తరాంధ్ర ప్రాంతీయ సమన్వయ కర్త పెద్దలు గౌరవనీయులు వైవి సుబ్బారెడ్డి హాజరయ్యారు.

కార్యక్రమంలో భాగంగా పాడేరు నియోజకవర్గ శాసనసభ సభ్యురాలు కొట్టగుల్లి. భాగ్యలక్ష్మి, ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిషత్ చైర్మన్ జల్లిపల్లి. సుభద్ర, నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు ఫరూక్, ఎస్.టి.కమిషన్ మెంబర్ .మత్స్యరాస.విశ్వేశ్వర రావు, GCC చైర్మన్ శోభ.స్వాతి రాణి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్.టి.సెల్ అధ్యక్షురాలు మత్స్యరాస.వెంకట లక్ష్మి, మెడికల్ కౌన్సిల్ మెంబర్ తమర్బ.నర్సింగరావు, నియోజకవర్గ పరిధిలోని జడ్పీటీసీలు ,ఎంపీపీలు, మండల అధ్యక్షులు, వివిధ నామినేటెడ్ పదవులలో ఉన్న నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు ,వైసీపీ శ్రేణులు ,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 32 ఏళ్ల తర్వాత ఒకే వేదికపై పూర్వ విద్యార్థులు

### గత జ్ఞాపకాలతో ఆత్మీయ కలయిక



గాజువాక, (విశాఖ సమాచారమ్): 32 ఏళ్ల క్రితం 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు అంతా కలిసేందుకు గాజువాక వేదికైంది. 1990-91 పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం గాజువాక లయన్స్ క్లబ్ హాల్లో మాజీ సైనికులు జయరాం అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. నాటి విద్యార్థులంతా ఓచోట కలిసి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఉత్సాహంగా గడిపారు.32 ఏళ్ల తర్వాత కలుసుకున్న వారంతా ఒకచోట చేరి ఆత్మీయ పలకరింపులతో యోగక్షేమాలు తెలుసుకుంటూ ఆనందంగా గడిపారు. కుటుంబ సమేతంగా పూర్వ విద్యార్థులు హాజరవ్వడంతో ఆ ప్రాంగణమంతా నిండిపోయింది.వివిధ వృత్తులు,ఉద్యోగ వ్యాపారాల్లో స్థిరపడి వివిధ ప్రాంతాల్లో ఉన్న వారంతా ప్రస్తుత బిజీ షెడ్యూల్లో కూడా స్నేహ బంధమే ముఖ్యమంటూ ఓ చోట కలిసి ఉదయం నుంచి సాయంత్రం వరకూ సంతోషంగా గడిపారు.ఎవరు ఎక్కడున్నా ఆత్మీయ తను పంచుకుంటూ ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా కెఎన్ఆర్ ఫౌండేషన్ ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కరణంరెడ్డి నరసింగరావును పూర్వ విద్యార్థులు సత్కరించారు. సామాజిక, రాజకీయ రంగాలలో తనదైన ముద్ర వేసుకున్నారంటూ ప్రశంసల జల్లు కురిపించారు.అనంతరం ఫౌండేషన్ ద్వారా ప్రతి ఒక్కరినీ నరసింగరావు శాలువా, మెమొంటోతో సన్మానించారు. కార్యక్రమంలో దువ్వాడ ఏఎస్ఐ నరసింగరావు, డిజిటల్ ఎక్స్ప్రెస్ అదినేత బాలకుమార్, ఎమ్ఆర్ స్కూల్ అధినేత రియాద్,సోనా జీన్స్ అదినేత జబ్బార్,వద్మావతి,కృష్ణ,గంగవరం తాతారావు, రాజు, మోహన్, రామకృష్ణగౌడ్, అచ్చిరెడ్డి, శ్రీను, గురయ్య, రబ్బాని, సుదర్శనరావు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల సమస్యల పరిష్కారం ఈఆర్ఓలదే

శ్రీకాకుళం: ఓటర్ల జాబితాల్లోని సమస్య లను పరిష్కరించాల్సిన బాధ్యత ఈఆర్ఓలదేనని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి శ్రీకేశ్ లాఠకర్ రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలిపారు. కావున వివిధ పార్టీల ప్రతినిధుల దృష్టికి వచ్చిన సమస్యలను ఏమైనా ఉంటే ముందుగా ఈఆర్ఓ దృష్టికి తీసుకువెళ్లాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఇంటింటి ఓటర్ల సర్వేపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో 5వ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 8 శాసనసభ నియోజక వర్గాల పరిధిలో 18లక్షల 6వేల 841మంది ఓటర్లకు గాను, గత నెల 21 నుండి జరిగిన ఇంటింటి సర్వేలో ఇప్పటివరకు 12 లక్షల 53వేల 399 మంది ఓటర్లను గుర్తించి 69 శాతం పూర్తిచేయడం జరిగిందన్నారు. సర్వేను పూర్తి చేసేందుకు ఇంకా ఆరు రోజుల గడువు ఉన్నందున మిగిలిన సర్వేను త్వరగా పూర్తిచేయాలని బిఎల్ఓ లను ఆదేశించడం జరిగిందని అన్నారు. ఏప్రిల్ 1నుండి ఇప్పటివరకు కొత్త ఓటర్లుగా 26,137 దరఖాస్తు చేసుకోగా 11,682 మంది పూర్తికాగా, మిగిలినవి పరిశీలించాల్సి ఉందని అన్నారు.

అలాగే తొలగింపుల కోసం 15,293 మంది దరఖాస్తులు రాగా, అందులో 10,948 పూర్తిచేయడం జరిగిందని, మిగిలినవి పరిశీలించాల్సి ఉందన్నారు. సవరణల కోసం 63,823 దరఖాస్తులు అందాయని, వాటిలో 19,666 పూర్తికాగా, మిగిలినవి పరిశీలనలో ఉన్నట్లు కలెక్టర్ వివరించారు. అత్యధికంగా ఉన్న ఓటర్ల తొలగింపులు, కొత్త ఓటర్ల నమోదైన పోలింగ్ స్టేషన్లను స్వయంగా పరిశీలిస్తున్నామని తెలిపారు. ఇటువంటివి రాజకీయ పార్టీల దృష్టికి వచ్చిన వాటిని ఈఆర్ఓ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించుకోవచ్చని చెప్పారు. అలాగే వై.ఎస్.ఆర్.సి.పి మరియు టిడిపిలు పోలింగ్ స్టేషన్ పరిధిలో బిఎల్ఓలను నియమించుకున్నారని, మిగిలిన పార్టీలు కూడా బిఎల్ఓలను నియమించుకున్నట్లయితే పోలింగ్ స్టేషన్ పరిధిలోని సమస్యలను అక్కడే పరిష్కరించుకోవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు. పోలింగ్ స్టేషన్లు మార్పు వంటి వాటిని రేషనలైజేషన్ కార్యక్రమంలో చేసుకునే వెసులుబాటు ఉందన్నారు. ఈ సమావేశాలు ప్రతి వారం ఉంటుందని, తమ దృష్టికి వచ్చిన వాటిని తెలియజేస్తే వాటిని పరిశీలించి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. సరైన ధ్రువపత్రాలు లేకుండా ఓటర్లను తొలగిస్తే అటువంటి అధికారులపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి పి.మురళీకృష్ణ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

Sugar Free
Fitearly
నడివయస్కులకు దివ్య శక్తి
ఫిట్ ఎర్లీ
थकावट से सत्वर उपसमन
फिट एर्ली

వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?

మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?

దిగులు చెందకండి.

"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.

సోయప్రోటీన్,
వే ప్రోటీన్,
బ్రాహ్మి,
హరితకి,
సీ భక్తారన్,
శొంఠి,
తులసి,
అశ్వగంధ

తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ట వన మూలిక సమ్మిళితమైన "ఫిట్ ఎర్లీ" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరీక్షించబడి సంతృప్తి కంమైన ఫలితాలను ప్రకటించుకోబడిన ఉపాహారం



ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి
ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179
ఈ-మెయిల్: surampudi43@gmail.com

HEALTH AND HAPPINESS
Compli

HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa,
Street No 16,
Amberpet, Hyderabad - 500013,
Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Pardwada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8885687610, VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776